PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...



ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 95, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, మంగళవారం - 26 - మే - 2026 , వెల రూ.5/-

# జెన్-జీ కలల సాకారం...

## సీఎం చంద్రబాబు సమక్షంలో మెటా, అమెజాన్‌తో ఒప్పందాలు

**ఎంఎస్ఎంఈ ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌కు చేర్చేందుకు మెటా, అమెజాన్‌తో ఒప్పందాలు**

- ★ రాష్ట్రవ్యాప్తంగా 38 కొత్త ఎంఎస్ఎంఈ పారిశ్రామిక పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపన
- ★ రూ.200 కోట్లతో ఏపీ క్లస్టర్ డెవలప్‌మెంట్, రూ.300 కోట్లతో సీఎం ఎంట్రప్రెన్యూర్ ప్రోగ్రామ్
- ★ రాష్ట్రం నుంచి 100 యూనికార్న్ కంపెనీల ఏర్పాటు లక్ష్యమన్న సీఎం చంద్రబాబు
- ★ సైనింగ్, గ్రౌండింగ్, ఓపెనింగ్ విధానంతో పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేస్తామన్న ప్రభుత్వం





అమరావతిం రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ఉత్పత్తులను అంతర్జాతీయ వేదికపైకి తీసుకెళ్లే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మెటా, అమెజాన్, జోహో వంటి ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ దిగ్గజ సంస్థలతో ఏపీ ఎంఎస్ఎంఈ మిగతా 2లో



### నీటి మిషన్ మోడ్ కాదు.. కమీషన్ మోడ్: రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు

- ● ఎన్లాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్‌ను సందర్శించిన హరీశ్ రావు
- ● రోహిణి కార్తె వచ్చినా ధాన్యం ఇప్పటికీ కళ్లాల్లోనే ఉందని ఆవేదన
- ● రైతుల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్

### పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై స్పందించిన మల్లికార్జున ఖర్గే



దేశంలో ఇంధన ధరల భారం రోజురోజుకూ పెరుగుతోందన్న ఖర్గే

రోజువారీ దోపిడీ వల్ల ఎవరు బాగుపడుతున్నారని ప్రశ్న

సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి ప్రభుత్వం పెట్రోల్ జల్లుతోందని విమర్శ



### హైదరాబాద్ మెట్రోకు భారీ ఊరట.. రూ.13,600 కోట్ల రుణాల రీఫైనాన్స్!

- ఐఆర్ఎఫ్‌సీతో రూ.13,600 కోట్ల భారీ డీల్
- 20 ఏళ్ల పాటు చెల్లింపుల వెసులుబాటు
- ప్రభుత్వానికే మెట్రో 100 శాతం వాటా
- నగరంలో మరింత పెరగనున్న మెట్రో విస్తరణ

హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చేలా కీలక ఒప్పందం కుదిరింది. మిగతా 2 లో

### ఇంధన ధరల పెంపు.. ట్యాక్స్ తగ్గిస్తే రూ.1 లక్ష కోట్ల నష్టం: నిర్మలా సీతారామన్



పన్నులు తగ్గిస్తే లక్ష కోట్ల నష్టమన్న నిర్మల

'3-ఎఫ్' అంశాలపై కేంద్రం ప్రత్యేక నిఘా

దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందన్న మంత్రి

భయాందోళనలు సృష్టించొద్దంటూ రాహుల్ గాంధీకి పరోక్ష కౌంటర్

# నారా లోకేష్ ను పదవి నుంచి తొలగించండి

**ప్రభుత్వం నిర్వహించింది మెగా డీఎస్సీనా లేక మోసం చేసిన డీఎస్సీనా అని జగన్ ప్రశ్న**

డేటీ లీక్ చేసి, మెరిట్ లిస్టులను మాయం చేస్తూ ద్రోహం చేశారని మండిపాటు

అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంకు ఎలా వచ్చిందో చెప్పాలని డిమాండ్



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించింది మెగా డీఎస్సీనా లేక నిరుద్యోగులను మోసం చేసిన దగా మిగతా 2 లో





### చిప్ నుంచి షిప్ వరకు... ఏపీని జెట్ స్పీడ్ తో అభివృద్ధి చేస్తాం

- టెక్నాలజీతో ఏపీని వేగంగా ముందుకు తీసుకెళతామన్న సీఎం చంద్రబాబు
- అమరావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దుతామని ప్రకటన
- ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు నిర్ణయం
- 23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని వెల్లడి

అమరావతి: టెక్నాలజీని అనుసంధానం చేసుకుని ఆంధ్రప్రదేశ్‌ను జెట్ స్పీడ్‌తో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామని మిగతా 2 లో

# ఎస్ఐఆర్ పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చిన కేటీఆర్

**డూప్లికేట్ ఇట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

కూకట్‌పల్లి బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్.. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే నగరంలో 24 గంటల పాటు తాగునీరు ఇస్తామని హామీ



హైదరాబాద్: కూకట్‌పల్లి నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రత్యేక ప్రజెంటేషన్ మిగతా 2 లో

### అలాంటి వారిని నేరాలు చేయాలంటేనే భయపడేలా శిక్షించాలి: సీఎం విజయ్



మహిళలు, చిన్నారులపై నేరాల్లో కఠినంగా వ్యవహరించాలన్న సీఎం విజయ్

తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసులను వెంటనే నమోదు చేయాలని ఆదేశం

దర్యాప్తు వేగవంతం చేసి, నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూడాలన్న సీఎం



### ఏపీలో 38 కొత్త ఎంఎస్ఎంఈ పార్కులు.. రూ.200 కోట్లతో క్లస్టర్ల అభివృద్ధి: సీఎం చంద్రబాబు

- ● విజయవాడలో 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్' సమ్మిట్
- ● 38 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు
- ● మెటా, అమెజాన్, జోహో వంటి దిగ్గజ సంస్థలతో ప్రభుత్వ ఒప్పందాలు
- ● 45 పారిశ్రామిక క్లస్టర్ల అభివృద్ధికి రూ.200 కోట్ల నిధులపై ఉత్తర్వులు

# కాగితాలపై ప్రణాళికలు కాకుండా క్షేత్ర స్థాయిలో పనులు కనిపించాలి

**గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై పవన్ కల్యాణ్ అసంతృప్తి**

- ★ గోదావరి పుష్కరాలపై రాజమండ్రిలో పవన్ సమీక్ష
- ★ రూ. 8,600 కోట్ల పనులకు డీపీఆర్‌లు సిద్ధం కాకపోవడంపై అసహనం
- ★ వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయో ముఖ్యమంత్రికి వివరించాలని ఆదేశం



అమరావతి: రాజమండ్రి కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన 2027 గోదావరి పుష్కరాల సన్నద్ధత సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే ఈ మహత్తర ఆధ్యాత్మిక వేడుకకు ఇప్పటివరకు సరైన సన్నద్ధత కనిపించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2 లో

### చైనా కొత్త రూల్స్.. భారత్ 120 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్స్ కల చెదిరిపోనుందా?

చైనా కొత్త ఎగుమతి ఆంక్షలతో భారత్‌కు ముప్పు

ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ రంగాలపై తీవ్ర ప్రభావం

2026 నాటికి 120 బిలియన్ డాలర్ల ఎగుమతులే లక్ష్యం

చైనాపై ఆధారపడటం తగ్గించేలా కేంద్రం వ్యూహాలు

సొంతంగా విడిభాగాల తయారీ వ్యవస్థ అత్యవసరం

ఢిల్లీ: కరోనా మహమ్మారి తర్వాత చైనాకు ప్రత్యామ్నాయంగా, ప్రపంచానికి ఒక సరికొత్త గ్లోబల్ తయారీ కేంద్రంగా ఎదగాలని భారత్ గట్టిగా ప్రయత్నిస్తూ వస్తోంది. అందుకు అనుగుణంగా పరిశ్రమలు సిద్ధమవుతున్న తరుణంలో



చైనా తన సరఫరా గొలుసుపై (సప్లై చైన్) పట్టును మరింత బిగించింది. ఆ దేశం తాజాగా తీసుకొచ్చిన కొత్త ఎగుమతి నిబంధనల వల్ల భారత్‌లో ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ మిగతా 2 లో

## "ఆపరేషన్ క్లీన్ స్వీప్" 3వ రోజు బాపూజీ పుంత రోడ్డులో ముమ్మరంగా పారిశుధ్య పనులు"



తాడేపల్లిగూడెం మే 25 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ) :::రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం తాడేపల్లిగూడెం పురపాలక సంఘంలో 3వ రోజు విజయవంతంగా నిర్వహించారు. ఈరోజు మున్సిపల్ కమిషనర్ వీ. యేసుబాబు ఆధ్వర్యంలో బాపూజీ పుంత రోడ్డులో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు.బాపూజీ పుంత రోడ్డులో ఇరువైపులా పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, దుమ్మును పూర్తిగా తొలగించారు. జెసిబి, ట్రాక్టర్ల సాయంతో వ్యర్థాలను తరలించారు.రోడ్డు వెంబడి ఉన్న మురుగు కాల్వల్లో పూడిక తీసి, ఆటంకాలు లేకుండా నీరు వెళ్లేలా చేశారు. దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లారు.ప్రజల భాగస్వామ్యంతో మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ కార్మికులు, సచివాలయ సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు, వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని శ్రమదానం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ వీ. యేసుబాబు మాట్లాడుతూ వరుసగా 3వ రోజు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'ను విజయవంతంగా నిర్వహించామని,బాపూజీ పుంత రోడ్డును పూర్తిగా శుభ్రం చేసామని,నగరంలోని ప్రతి వీధి, ప్రతి రోడ్డు పరిశుభ్రంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ప్రజలు సహకరిస్తేనే ఇది సాధ్యం అని అన్నారు. చెత్తను రోడ్లపై వేసే వారిపై జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వస్తోందని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

## "పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి ఐఎఫ్టియు జిల్లా నాయకులు దానవరప్రసాద్ డిమాండ్"




తాడేపల్లిగూడెం మే 25 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ) గత పది రోజుల నుండి నాలుగు సార్లు పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని, భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు కార్యాలయం దగ్గర ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నిరసన జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు ఉమ్మడి పశ్చిమగోదావరి సహాయ కార్యదర్శి దానవర ప్రసాద్ మాట్లాడుతూ గత పది రోజుల నుండి దపదపాలగా నాలుగుసార్లు పెట్రోల్ డీజిల్ పెంచారని ఇంకా మరింత పెరిగే అవకాశం ఉందని వార్తలు వస్తున్నా సందర్భంగా వినియోగదారులు పెద్ద ఎత్తున ఆందోళన పడుతున్నారన్నారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ప్రభావం వినియోగదారులే కాకుండా ప్రధానంగా రవాణా రంగంపై దీని ప్రభావం ఉంటుందని దీంతో నిత్యవసర వస్తువుల ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు పెట్రోల్, డీజిల్ పెంచమని ప్రజలకు మరింత సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రతి కుటుంబాన్ని కి ఆర్థిక భరోసా కల్పిస్తామని ప్రజలకు వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం లేదన్నారు నిరుద్యోగం భృతి కల్పించలేదని, మహిళలకు ఇస్తానన్న ప్రతి నెల 1500 రూపాయలు ఇంతవరకు ఇవ్వలేదని, పేద వర్గాలకు 50 సంవత్సరాలకే పెన్షన్, రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇంతవరకు ఆ ఉసేత్తు లేదని, బిసి రక్షణచట్టం చేస్తానని హామీను ఇంతవరకు అమలు చేయలేదని, పేదలకు ఇస్తానన్న ఇండ్ల స్థలాలు ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. వెంటనే సూపర్ సిక్స్ అమలు చేయాలని ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి అన్ని హామీలను అమలు చేయాలని పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని లేనిపక్షంలో ప్రజల సమీకరించి ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, చంద్రశేఖర్, పాండురంగారావు, వెంకటరమణ,చిన్న రాము, మోహన్, రామకృష్ణారావు, శేషయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


## అన్నప్రాశన కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా యూనియన్ నాయకులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: టిజిఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, టిజిఈజేఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మనవడు చిరంజీవి భద్రదేవ్ చౌదరి బొడెంపూడి అన్నప్రాశన మహోత్సవం సోమవారం ఎన్టీఆర్ జిల్లా పుట్రెల గ్రామంలోని మారెమ్మ తల్లి సన్నిధానంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉద్యోగ సంఘ నాయకుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, టిజిఈ జేఏసీ ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, టిజిఓస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు,



టిజిఈజేఏసి కన్వీనర్ కొంగర వెంకటేశ్వరరావు, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్. జైపాల్, టిజిఓస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ వరికుటి సుబ్బారావు, టీఎన్జీవోస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రామారావు, టిజిఓస్ అధ్యక్షులు వెంకట పుల్లయ్య, టిజిఓస్, టి ఎన్ జి ఓస్ యూనియన్ నాయకులు కస్తాల సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, పొట్టపింజర రామయ్య, గంగవరపు నరేందర్, వేంకటపతి రాజు, మల్లెల రవీంద్ర ప్రసాద్,రాంబాబు, డాక్టర్ హరీష్, బి.శ్రీనివాస్, భాస్కర్, తాళ్లూరి శ్రీకాంత్, బుస చంద్రశేఖర్, హరికృష్ణ కోణార్, బెజ్జంకి ప్రభాకర చారి, శ్రీనివాసరావు, దస్రు , ప్రవీణ్ , రవి చందర్, అస్లం ఖాన్, కోటపాటి రుక్మారావు, యన్. విజయ, సైదులు, విజయ్, నాగాచారి, డి. వెంకటేశ్వర్లు (సిఎం), వెంకటరెడ్డి, నాగరాజు,సలీం లు పాల్గొని చిన్నారిని



ఆశీర్వదించారు.యూనియన్ నాయకులు, ఉద్యోగ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఏలూరి శ్రీనివాసరావు కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చిన్నారి భద్రదేవ్ చౌదరి బొడెంపూడి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ అందరూ ఆశీస్సులు అందజేశారు.

## "ప్రజలు ఛీకొట్టినా వైసిపి బుద్ధి మారలేదు :ఎమ్మెల్యే బొలిశెట్టి"

తాడేపల్లిగూడెం మే 25 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::జగన్ అవినీతి,అరాచక పాలనతో రాష్ట్రం సర్వనాశనం అయిందని ప్రజలు గ్రహించి వైసిపిని 11 స్థానాలకు పరిమితం చేశారని, ప్రజలు ఛీ కొట్టినా వైసిపి తప్పుడు నైజం మారటంలేదని శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ విమర్శించారు. స్థానిక విడిది కార్యాలయం లో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.70 మంది లబ్ధిదారులకు రూ.36,46,237,00ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన సంవత్సరం పది నెలలలో మొత్తం 972 మంది లబ్ధిదారులకు రూ.6,51,88,474.00 లు విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందించామని తెలిపారు.అభివృద్ధిని అడ్డుకోవటమే ప్రధాన ఎజెండాగా వైసిపి నేతలు కూటమి ప్రభుత్వం పై విషప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రజలందరూ చంద్రబాబు పరిపాలన పట్ల సంతోషం వ్యక్తంచేస్తుంటే జగన్ సహించలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.రాష్ట్రానికి భారీగా పరిశ్రమలు తీసుకువచ్చి అభివృద్ధితో పాటు యువత కు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలనే బృహత్తర లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని వారికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ప్రజలందరికీ సకాలంలో మెరుగైన,ఆధునిక వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వైద్యం కోసం పేదలు అప్పుల పాలు కాకుండా ముఖ్యమంత్రి సహాయనిధిని పెద్దఎత్తున అందిస్తున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో పైబోయిన ఎర్ర వెంకటరామయ్య,ద్వారకాతిరుమల అభివృద్ధి కమిటీ మెంబర్ కసిరెడ్డి మధులత, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, పెంటపాడు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పుల్లా బాబి, తాడేపల్లిగూడెం రూరల్ మండలం అధ్యక్షుడు అడపా ప్రసాద్, పాలూరి వెంకటేశ్వరరావు, చాపల రమేష్, సజ్జా సుబ్బు, వాడపల్లి సుబ్బరాజు, బొడ్డు సాయి, మద్దాల మణికుమార్, గెడ్డం నాని, నీలపాల దినేష్, పట్నాల రాంపండు యాదవ్, గుండుమోగుల సురేష్, పైబోయిన వైదేహి, నల్లగంచి రాంబాబు, చెరుకూరి జగత్ సోమశేఖర్, కొవ్వూరి లక్ష్మణరెడ్డి, పీతల బుచ్చిబాబు, రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ బాజీ, పాటూరి సత్యనారాయణమూర్తి, శనగన రాంబాబు, పుట్టా రమేష్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ఘర్ సోలార్ ప్లేట్ల ఏర్పాటులో బలవంతపు వసూళ్లు

**తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**వైసీపీ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు వసపరి తిమాతి**



గూడెం కొత్త వీధి, నేటి శుభోదయ,మే 25:అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గూడెం కొత్తవీధి మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గిరిజనులు నిర్మించుకున్న స్లాబ్ ఇళ్లలో ఏర్పాటు చేస్తున్న సూర్యఘర్ సోలార్ ప్లేట్ల నిర్మాణ పనుల్లో బలవంతపు వసూళ్లు జరుగుతున్నాయని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు వసపరితిమాతి ఆవేదన వ్యక్తం చేశారు.పెదవలస పంచాయతీలో తమ గ్రామంతో పాటు పరిసర గ్రామాల్లో సోలార్ ప్లేట్లు బిగించడానికి వచ్చిన వ్యక్తులకు స్వయంగా భోజనాలు ఏర్పాటు చేసినప్పటికీ, సోలార్ ప్లేట్లు బిగించిన ప్రతి గృహం నుంచి రూ.300 చొప్పున వసూలు చేశారని తెలిపారు.300 రూపాయలు ఎందుకు ఇవ్వాలి అని అంటే సర్వీస్ ఛార్జ్ అని అంటున్నారని తెలిపారు. అలాగే లబ్ధిదారులే స్వయంగా సిమ్మెంటు,కంకర, ఇసుక తెచ్చుకుని సోలార్ ప్లేట్లు కింద దిమ్మలు వేసుకోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ పథకం పూర్తిగా ఉచితమని ప్రకటించిన నేపథ్యంలో ఈ విధంగా డబ్బులు వసూలు చేయడం సరైంది కాదన్నారు.ఈ అంశంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, రుసుములు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ విషయమై చింతపల్లి ఎలక్ట్రికల్ ఏఈఈ ప్రభాకర్ ను వివరణ కోరగా లబ్ధిదారులు ఎట్టి పరిస్థితుల్లో సోలార్ బిగించడానికి వచ్చిన వారికి డబ్బులు ఇవ్వరాదని ఈ విషయమై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అన్ సీజన్లో పంటలు లేని సమయంలో ఎరువులు ముఖ్యంగా యూరియా, డిఎపి అమ్మకాలు నిలుపుదల చెయ్యాలి

**- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**



ఏలూరు, కైకలూరు, నేటి శుభోదయ ::: కైకలూరు మండలం తామరకొల్లు గ్రామంలో సోమవారం శ్రీనివాస ఫెర్టిలైజర్స్ షాపును జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీ చేశారు. షాపులో ఉన్న యూరియా డిఏపి, పొటాషియం, కాంప్లెక్స్ ఎరువులు భౌతిక నిల్వలు, ఈ పాసు నిల్వలు, అమ్మకాలు వివరాలు, స్టాకు రిజిస్టర్లు, రైతులకు ఇస్తున్న బిల్లులను పరిశీలించి, కొన్ని వివరాలను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ అన్ సీజన్లో పంటలు లేని సమయంలో ఎరువులు ముఖ్యంగా యూరియా, డిఏపి అమ్మకాలు నిలుపుదల చెయ్యాలని ఆదేశించారు. సదరు షాపులో నిలుపుదల చేసిన వివరాలు కూడా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల మేరకు పంటకు అనుగుణంగా ఎరువుల విక్రయాలు చేపట్టాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నందున రైతులకు సరైన సమయంలో అనుగుణంగా అవసరం మేరకు ఎరువులు అందుబాటులో ఉంచాలని రిటైల్ డీలర్లు, సహకార సంఘాలు ద్వారా యూరియా, డిఏపి, ఇతర ఎరువులు నిల్వలు ఉంచాలని తెలిపారు. రైతులకు అందాల్సిన ఎరువులు అక్రమంగా వ్యవసాయ యేతర అవసరాలకు వినియోగించడం బ్లాక్ మార్కెటు, అక్రమ నిల్వలు పారిశ్రామిక అవసరాలకు వినియోగించిన అటువంటి డీలర్లపై ఎరువులు చట్టం ప్రకారం కఠిన చర్యలు, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ఎరువులు అందుబాటులో ఉంచుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జెడి యస్.కె.హబీబ్ భాషా, ఇంచార్జి ఏడిఏ కె.శ్రీనివాస కుమార్, మండల వ్యవసాయ అధికారి ఆర్.దివ్య, గ్రామ విఏఏలు, మరియు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదస్తులకు.. బొంత సామ్యూల్ త్యాగరాజ్..చేయూత



బాపట్ల నేటి శుభోదయమే 25 :ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం అందరి బాధ్యతని కరుణా జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇన కొల్లు పోలీసు రావు అన్నారు.సోమవారం బాపట్ల స్థానిక మున్నం వారి పాలెం లో ఆకస్మికంగా జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలకు బాపట్ల వాసి బొంత శామ్యూల్ త్యాగరాజ్ సహకారంతో నిత్యవసర వస్తువులు, బట్టలు, కూరగాయలు అందించారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ అగ్ని బాధితులకు అండగా నిలిచిన బొంత శామ్యూల్ త్యాగరాజును ఆయన ప్రత్యేకంగా అభినందించారు, ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి సహాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కరుణ జీవన్ మినిస్ట్రీస్ ప్రతినిధి కనపర్తి రాజారావు, కొండలు, తదితరులు పాల్గొన్నారు

## పీజీఆర్ఎస్‌కు వచ్చిన అర్జీదారులకు ఉచిత మజ్జిగ పంపిణీ ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



బాపట్ల నేటి శుభోదయమే 25 :వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉండటం, వేడి గాలులు వీయడంతో సామాన్య ప్రజలు వడదెబ్బకు గురికాకుండా వారికి మజ్జిగ అందించడం పుణ్యకార్యమని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు ఉచిత మజ్జిగ అందించడం ద్వారా వారి దాహార్తిని తీర్చడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. "మానవ సేవే మాధవ సేవ" అన్న భావనతో తమ ఆర్గనైజేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. మండుతున్న ఎండల్లో ప్రజలకు కొంత ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు 800 మందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొని అర్జీదారులకు మజ్జిగ అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, సెక్రటరీ బత్తుల సురేష్, కార్యదర్శి జోగి సువర్ణ రాజు, బొగ్గవరపు శివ, భీమా కోటేశ్వరరావు, విన్నకోట శ్రీనివాసరావు, బండి శ్రీనివాసరావు, యలవల శ్రీను, ఇనుపగొల్ల రంగారావు, అక్కి శ్రీను, పండు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ టైటిల్ విజేతకు ఘన సన్మానం



బాపట్ల నేటి శుభోదయ మే 25 :సాల్వేషన్ ఆర్మీ హాస్టల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెంట్రల్ కోరు చర్చి నందు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ టైటిల్ విజేత శ్రీ దాసరి దయానంద రాజుకు ఘన సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా బాపట్ల మండల నాయకులు మేజర్ వి యేసుపాదం గారు మరియు కరస్పాండెంట్ మేజర్ టి శేఖర్ గారు హాజరైనారు. హైదరాబాదులో ఫిబ్రవరి రెండవ తారీఖున జరిగిన లార్జెస్ట్ ఎలక్ట్రానిక్ కీబోర్డ్ సమ్మేళనంలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ టైటిల్ ను అందుకున్న దయానంద రాజు నేటి యువతకు ఆదర్శమని పలువురు వక్తలు కొనియాడారుసంగీతం పట్ల ఆయనకు ఉన్నటువంటి శ్రద్ధ, కష్టపడే స్వభావం, ఆయనను గిన్నిస్ బుక్ రికార్డ్స్ స్థాయికి తీసుకొని వచ్చాయని తెలియజేసారు.60 పదుల వయసులో ఈ టైటిల్ సాధించి నేటి యువతకు ఆదర్శం గా నిలిచారు. టైటిల్ విజేత అయిన దయానంద రాజు సాల్వేషన్ ఆర్మీ ఓల్డ్ స్టూడెంట్ అవ్వటం ఎంతో గర్వకారణమని పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి దాసరి ఆనంద్ కుమార్ అధ్యక్షత వహించగా, డాక్టర్ విజయ రత్నం సన్మాన పత్రాన్ని బహుకరించారు. లికాగిత సుందరదాసు.

# చంద్రబాబు బ్రాండ్ తో ఏపీకి మళ్ళీ పెట్టుబడులు

**కులాల మధ్య చిచ్చు పెడితే చూస్తూ ఊరుకోం... అమరావతిలో అభివృద్ధి పనులు పరుగులు.... అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక చంద్రబాబుపై విష ప్రచారం.... జగన్ హయాంలో ఒక పరిశ్రమ రాలేదు... ఏపీకి 23 నెలల్లో 23 లక్షల కోట్లు పెట్టుబడులు.... టిడిపి రాష్ట్ర కార్య నిర్యహక కార్యదర్శి పాతర్లరమేష్....**



నేటి శుభోదయ అమరావతి మే 25 రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చేక అభివృద్ధి పనులు పరుగులు తీస్తుంటే, అది చూసి జగన్ ఓర్వలేక చంద్రబాబు పై, కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాతర్ల రమేష్ మండిపడ్డారు అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమరావతి పై జగన్ విషం జిమ్ముతుప్రజలున్నారని, ప్రజల్లో అలజడి సృష్టించాలని చూస్తున్నాడని ఆయన విమర్శించారు జగన్ మావిగన్ అంటే ప్రజలు నవ్వుతున్నారని. చంద్రబాబు పై జగన్ చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమన్నారు సూపర్ సిక్స్ పథకాలు అందటం లేదని వైసీపీ నేతలు విష ప్రచారం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు రాష్ట్రంలో సూపర్ సిక్స్ సూపర్ పథకాలు సూపర్ హిట్ అయిందని ఆయన తెలిపారు కూటమి ప్రభుత్వం పై దెయ్యాలు వేదాలు వల్లించినట్లు జగన్ అనుచరులు వ్యాఖ్యానించటం సిగ్గుచేటు అన్నారు జగన్ కూటమి ప్రభుత్వంపై పచ్చి అబద్ధాలు నిరాధర ఆరోపణలు చేయటం మానుకోవాలని ఆయన అన్నారు చంద్రబాబు లాంటి విజన్ ఉన్న నాయకుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్రజలంతా నమ్మారని ఆయన తెలిపారు జగన్ మతులేని మాటలు మాట్లాడుతుంటే ప్రజల అసహ్యించుకుంటున్నారని 11 సీట్లకు పరిమితం చేసిన జగన్ సిగ్గు రాలేదని ఆయన విమర్శించారు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయన్నారు జగన్ హయాంలో ఒక్క పరిశ్రమ రాలేదని ఉన్న పరిశ్రమలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయని చంద్రబాబు బ్రాండ్ కారణంగా ఏపీకి మళ్ళీ పెట్టబడును వస్తున్నాయని ఆయన తెలిపారు ఏపీకి 23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ఆయన తెలిపారు రాష్ట్రంలో అభివృద్ధి ఎలా జరుగుతుందో అందరూ చూస్తున్నారని ఆయన తెలిపారు కులాల మధ్య చిచ్చు పెట్టడమే వైసీపీ నాయకులు పనిగా పెట్టుకున్నారని ఆయన విమర్శించారు రాష్ట్రంలో ఐదేళ్ల పాలనల్లో ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ జగన్ సర్వనాశనం చేశాడని ఆయన విమర్శించారు ఐదేళ్లు పాలనలో రాష్ట్రాన్ని 40 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడని ఆయన విమర్శించారు జగన్ హయాంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ పగటి కలలు కంటున్నాడని ఆయన ఎద్దేవా చేశారు రాష్ట్ర ప్రజలు మర్చిపోతారేమోనని భయంతో జగన్ మీడియా ముందుకు వచ్చి అబద్ధాలు చెబుతున్నాడని పాతర్ల రమేష్ మండిపడ్డారు

## బుధవారం శ్రీ ప్రపత్యాంజనేయ స్వామి వారి హనుమత్ జయంతి, కళ్యాణోత్సవాల ముగింపు వేడుకలు



బాపట్ల నేటి శుభోదయమే 25:బాపట్ల పట్టణంలో వేంచేసియున్న శ్రీ సువర్చలా సమేత ప్రపత్యాంజనేయ స్వామి వారి దేవాలయము నందు పరాభవ నామ సంవత్సర వైశాఖ మాసం నుండి అత్యంత వైభవంగా జరుగుతున్న హనుమత్ జయంతి, కళ్యాణోత్సవాల 16 రోజుల పండుగ ముగింపు వేడుకలు జేష్ఠ మాస శుద్ధ ఏకాదశి అనగా ఈనెల 27-5-2026 బుధవారం రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుచున్నాయి. ఈ ముగింపు వేడుకల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం 7 గంటలకు స్వామివారికి చతుర్దశ క్షీర కళాశాభిషేకం, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేస్తారు. అదేవిధంగా సాయంత్రం 7 గంటలకు స్వామివారికి విశేష పూలంగి సేవ, ఉంజల్ సేవ (ఊయల సేవ) నిర్వహించి, భక్తులకు స్వామివారి హోమరక్షను అందజేస్తారు. కావున యావన్మంది భక్తులు ఈ పవిత్ర పూజా కార్యక్రమాలలో యధాశక్తి సహకరించి, స్వయంగా పాల్గొని స్వామివారిని అర్చించి, సేవించి, తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు. ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొనదలచిన భక్తులు మరిన్ని వివరాల కోసం ఆలయ అర్చక స్వాములు శ్రీనివాసుల కృష్ణమాచార్యులు లేదా భార్గవ లను సంప్రదించాల్సిందిగా కోరడమైనది.

## 'బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో టిడిపి మినిమహానాడు సభలను విజయవంతం చేయండి'

**- టీడీపీ సీనియర్ నాయకులు, నందరాడ సొసైటీ అధ్యక్షులు గోలి రాజు చౌదరి**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన నియోజకవర్గంలోని క్లస్టర్ స్థాయి మినిమహానాడు సభలను విజయవంతం చేయాలని టీడీపీ సీనియర్ నాయకులు, నందరాడ సొసైటీ అధ్యక్షులు గోలి రాజు చౌదరి విజ్ఞప్తి చేసారు. రాజానగరం మండలం నందరాడ గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. టిడిపి వ్యవస్థాపకుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు పుట్టినరోజు వేడుకలను ప్రతి సంవత్సరం మహానాడుగా పెద్ద పండగ మాదిరిగా కార్యకర్తలు జరుపుకోవడం అనావాయితిగా వస్తుందన్నారు. అయితే ఈ ఏడాది కొన్ని అనువాద కారణాల తో ప్రధాని మోడీ పిలుపుమేరకు పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు మహానాడు వర్చువల్ సమావేశంగా మార్చడం జరిగిందన్నారు. అయితే ప్రతి నియోజకవర్గంలోనూ క్లస్టర్ స్థాయిలలో మహానాడులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కోరుకొండ మండలం బురుగూపూడి గేట్ వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మినీ మహానాడు సభల ఏర్పాట్లపై బొడ్డు వెంకటరమణ చౌదరి సారధ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం విజయవంతంగా నిర్వహించారన్నారు. రాజానగరం నియోజకవర్గంలో మిని మహానాడు కార్యక్రమాన్ని క్లస్టర్ స్థాయిలో 27, 28 తేదీలలో (బుధవారం, గురువారం) సమావేశాలు నిర్వహించ తలపెట్టినట్లు గోలి రాజు చౌదరి తెలిపారు. టీడీపీ మినీ మహానాడు సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దేవరపల్లి సత్యనారాయణ రావు, సింగవరపు శ్రీనివాస్, బొల్లా సూర్య చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో 2027 అఖండ గోదావరి పుష్కరాల ఏర్పాట్లను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్..!

**- భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రపంచస్థాయి వసతులు కల్పించాలి - డిప్యూటీ సీఎం ఆదేశం.. - పాల్గొన్న రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..**




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);వచ్చే ఏడాది 2027 వ సంవత్సరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగబోయే 'అఖండ గోదావరి పుష్కరాల' ముందస్తు ఏర్పాట్లపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి పర్యటనలో భాగంగా ఆయన పుష్కర ఘాట్లను, మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదించిన పలు ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సమీక్షా మరియు పరిశీలనా కార్యక్రమంలో రాజనగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి, స్థానిక శాసనసభ్యులు, కూటమి ముఖ్య నాయకులు మరియు వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కోట్ల సంఖ్యలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఘాట్ల నిర్మాణం, రవాణా సౌకర్యాలు, తాగునీరు, పారిశుధ్యం మరియు భద్రతా పరంగా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లుండాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, ఎక్కడా చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు.



పుష్కరాల నిధుల వినియోగం, శాశ్వత అభివృద్ధి పనుల ప్రణాళికలను కలెక్టర్ కీర్తి చేకూరిని అడిగి తెలుసుకున్నారు. రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. ఉమ్మడి గోదావరి జిల్లాల ఘనకీర్తిని చాటేలా ఈ పుష్కరాలను నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. స్థానిక నియోజకవర్గాల పరిధిలో భక్తుల రాకపోకలకు వీలుగా రోడ్ల విస్తరణ, సుందరీకరణ పనులపై ఉపముఖ్యమంత్రికి ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు పుష్కరాల విజయవంతానికి సమన్వయంతో పనిచేస్తామని స్పష్టం చేశారు.

## శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, మే 25 (నేటి శుభోదయ):- శ్రీ కనకదుర్గ అమ్మవారిని ఎన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ ఈవో వి.కె. శీనానాయక్ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. అనంతరం దేవస్థానంలో గల ప్రథమ చికిత్స కేంద్రంను జిల్లా కలెక్టర్ పరిశీలన చేశారు. వేసవి ఎండ నేపథ్యంలో భక్తులకు అందిస్తున్న వైద్యసదుపాయాలు గురించి వివరాలు తెలుసుకున్నారు. రోగుల వివరాల రిజిస్టర్ పరిశీలించారు. భక్తుల నిమిత్తం దేవస్థానం శివాలయం వైపు, ఘాట్ రోడ్ వైపు వేసవి తీవ్రత రీత్యా అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అందించేలా అవసరమైన ఏర్పాటు చేయాలని ఈవో శీనానాయక్ ను ఆదేశించారు. రాజగోపురం వద్ద ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం మహామండపం వైపు నుండి ఆలయ ధర్మకర్తలు, అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ పరిశీలన చేశారు.

## ఆన్‌లైన్ మహానాడుకు బాపట్ల నియోజకవర్గంలో భారీ ఏర్పాట్లు ప్రతి క్లస్టర్‌లోనూ భారీ ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు



బాపట్ల నేటి శుభోదయమే 25 :బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు , 10 క్లస్టర్ ఇన్చార్జ్ లతో సమీక్ష సమావేశం నిర్వహించిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు - ఇంధన పొదుపులో భాగంగా అధిష్టానం ఆన్లైన్ నిర్ణయం - కార్యకర్తల్లో నిరుత్సాహం లేకుండా పండుగలా నిర్వహిస్తాం..- హాజరయ్యే టిడిపి శ్రేణులందరికీ గత మహానాడును తలపించేలా అంతే ఘనంగా ప్రత్యేక వంటకాలతో విందు భోజనాలు సహా పలు ఏర్పాట్లు.ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గార్ల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అమలవుతున్న "నా దేశం - నా బాధ్యత" ఇంధన పొదుపు సంస్కరణల్లో భాగంగా ఈ ఏడాది మే 27, 28 తేదీల్లో జరగాల్సిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహానాడు కార్యక్రమాన్ని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో, ఆన్‌లైన్ లో జరిగినప్పటికీ కార్యకర్తల్లో ఎక్కడా నిరుత్సాహం కలగకుండా, గత మహానాడుల కంటే మిన్నగా బాపట్ల నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో దీనిని విజయవంతం చేయడానికి బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పక్కా ప్రణాళికలతో నడుం బిగించారు. మహానాడు నిర్వహణ మరియు నియోజకవర్గ శ్రేణుల భాగస్వామ్యంపై బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు , 10 క్లస్టర్ ఇన్చార్జ్ లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

### ప్రతి క్లస్టర్‌లోనూ భారీ స్క్రీన్లు - పండగ వాతావరణం

ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ.. "తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ప్రతి ఏటా జరిగే మహానాడు అంటే ఒక పెద్ద పండగని, ఆ పండగ ఆనందం కార్యకర్తలకు ఏమాత్రం దూరం కాకూడదని" స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ప్రసారమయ్యే మహానాడు డిజిటల్ కార్యక్రమాలను నియోజకవర్గంలోని ప్రతి క్లస్టర్ పరిధిలోనూ భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారాల ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

### కార్యకర్తలకు అతిథి మర్యాదలు - భోజన వసతులు

ఆన్‌లైన్ మహానాడు లైవ్ టెలికాస్ట్ కేంద్రాలకు తరలివచ్చే పార్టీ శ్రేణులకు, అభిమానులకు గతంలో తిరుపతి, రాజమండ్రి, కడప మహానాడులను తలపించే విధంగానే ప్రత్యేకమైన వంటకాలతో కూడిన ఆత్మీయ భోజన సదుపాయాలు మరియు చల్లని మజ్జిగతో పాటు తాగునీటి ఏర్పాట్లు చేయాలని నేతలకు సూచించారు. ప్రస్తుత వేసవి తీవ్రత మరియు ఎండ తాపాన్ని దృష్టిలో ఉంచుకుని లైవ్ కేంద్రాల వద్ద చల్లని మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, షేడ్స్ , మరియు కూలర్ల ఏర్పాటు వంటి ముందస్తు జాగ్రత్తలు పక్కాగా తీసుకోవాలని స్పష్టం చేశారు.

### క్రమశిక్షణతో విజయవంతం చేయాలి:

దేశ ప్రయోజనాల కోసం అధిష్టానం తీసుకున్న ఇంధన పొదుపు నిర్ణయాన్ని మనసారా స్వాగతిస్తూనే, డిజిటల్ విప్లవాన్ని వాడుకుంటూ బాపట్ల నియోజకవర్గం నుంచి క్యాడర్ అంతా ఈ రెండు రోజులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే మహానాడులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. క్లస్టర్ల వారీగా బాధ్యతలను పంచుకుని ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా సమన్వయంతో పని చేయాలని కోరారు.

## "గూడెం డయాలసిస్ సెంటర్లో రోగుల అవస్థలు

**ఉక్క పోత పనిచేయని పంకాలు పట్టించుకోని ఆసుపత్రి వర్గాలు. దిష్టిబొమ్మలా కనిపిస్తున్న ఏసీలు"**



తాడేపల్లిగూడెం మే 25 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::; కిడ్నీ వ్యాధిగ్రస్తుల పాలిట వరప్రదాయిని డయాలసిస్ కేంద్రం. షుగర్, బిపి వ్యాధులు విపరీతంగా పెరగడంతో చాలామంది కిడ్నీ పేషెంట్లుగా మారుతున్నారు. దీనికి తోడు తాగునీటి కలుషిత ప్రాణాలను హరిస్తుంది. తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెరగడంతో అప్పటి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తాడేపల్లిగూడెం పట్టణంలో డయాలసిస్ సెంటర్ ను తీసుకువచ్చి ఈ ప్రాంత రోగులకు దైవంగా నిలిచారు. అటువంటి కేంద్రంలో నానాటికి రోగుల సంఖ్య పెరగడంతో నూతన భవన నిర్మాణానికి ప్రస్తుత శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. రోగుల పెరుగుదలను గమనించిన నరసాపురం పార్లమెంట్ సభ్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ ప్రాంతంలో నూతన భవన నిర్మాణానికి నిధులను రప్పించారు శంకుస్థాపన సైతం జరిగింది. రోగులు సంఖ్య పెరగడంతో ఈ కేంద్రంలో డయాలసిస్ చేయడానికి డిమాండ్ ఏర్పడింది. ముందుగా ఉద్యోగుల మన్ననలను అందుకుని డయాలసిస్ చేయించుకోవడానికి రావలసిన పరిస్థితి ఏర్పడింది. అయితే రోగుల పాలిట వేసవి తీవ్రత అధికంగా కనిపిస్తుంది. అసలే కిడ్నీలు పోయి... శ్వాస అందక... నడవలేని పరిస్థితిలో చాలామంది రోగులు రోగికి తోడుగా మరొకరిని వెంట తెచ్చుకునే పరిస్థితి ఉంటుంది. డయాలసిస్ జరిగే సమయంలో ప్రమాదకర పరిస్థితి వస్తుంటాయి.,"తాడేపల్లిగూడెం పట్టణానికి వరప్రదాయని డయాలసిస్ కేంద్రం. ఈ కేంద్రంలో ప్రతిరోజు 100 తక్కువ కాకుండా పేషెంట్లు రక్త శుద్ధిని చేయించుకుంటున్నారు. పెరిగిన రోగుల పరిస్థితిని గమనించిన కొంతమంది తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. రక్త శుద్ధి సుమారు నాలుగు గంటల పాటు జరుగుతుంది. ఏడాది క్రితం వరకు 4 గంటల సమయం పూర్తికాకుండానే అక్కడ పని చేస్తున్న కొందరు ఉద్యోగులు పేషెంట్లు పై ఒత్తిడి తీసుకొచ్చి తీసేయమంటారా అనే ప్రశ్నిస్తూ సమయం పూర్తిగా కాకుండానే డయాలసిస్ సూదిలను తీసివేసేవారు. ఇక్కడ విషయాలు సంబంధిత ఉన్నత అధికారులకు తెలియడంతో కచ్చితంగా నాలుగు గంటల పాటు డయాలసిస్ జరగాలని హుకుం జారీ చేశారు. దీంతో కొంతమంది ఉద్యోగులకు నోట్లో ఎలక్కాయ పడిన చందంగా మారింది. తప్పనిసరి పరిస్థితుల్లో నాలుగు గంటల పాటు డయాలసిస్ ను చేస్తున్నారు అయినా చాలామంది రోగులకు అస్వస్థత పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కంపు కొడుతున్న మరుగు దొడ్డిరోగులకు సౌకర్యంగా ఉండవలసిన మరుగుదొడ్లు కంపు కొడుతున్నాయి. అత్యవసర పరిస్థితులు ఆ టాయిలెట్లు వినియోగించుకున్న పేషెంట్లు అస్వస్థతకు గురి అయ్యే ప్రమాదం నెలకొంటుంది. వారానికి ఒక్కసారైనా వాటిని కడిగే పరిస్థితి ఉండదు. అక్కడ పని చేస్తే ఉద్యోగులు మాత్రం వేరేచోట మలమూత్ర విసర్జన చేస్తూ ఉంటున్నారు. రోగులకు మాత్రమే వాటిని వినియోగించుకునే పరిస్థితి నెలకొంది. కిడ్నీ పేషెంట్లకు సహజంగా మోకాలు పట్టి కింద కూర్చొ లేని పరిస్థితి ఉంటుంది. అయితే వెస్టన్ షీట్ పనిచేయడంతో వారి పడే అవస్థలు వర్ణాతితంగా మారుతున్నాయి. కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయలేని పరిస్థితులో గూడెం డయాలసిస్ సెంటర్ నెలకొంది. రోహిణి కార్తీ ప్రారంభం కావడంతో మండుతున్న ఎండలతో... ఊపిరాడిని ఉక్కపోతతో రోగుల బాధలు వర్ణాతీతంగా మారుతున్నాయి. కనీసం తాగడానికి మంచి నీళ్లు సైతం అందుబాటులోకి లేకపోవడం శోచనీయం.

### శాసనసభ్యులు దృష్టి సారించాలి...

పట్టణమంతా జనసైనికులు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఏ ఒక్కరు దాహార్తితో ఉండకూడదని ఆలోచనతో చలివంతరాలు పెక్కు స్థాయిలో పెట్టారు. రోగులు విలవిలలాడుతున్న ఆ ప్రాంతంలో ఏ ఒక్క చలివేంద్రం లేకపోవడం రోగుల పాలిట శాపంగా మారుతుంది. రోజుకి సహాయకారిగా వచ్చేవారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంకాలు పనిచేయక... ఏసీలు ఆగిపోవడంతో రోగులకు నరకం చూపిస్తున్నాయి. ఇప్పటికైనా శాసనసభ్యులు వారు వీటిపై దృష్టి సారించి రోగుల సౌకర్యార్థం ఏసీలు, పంకాలు ఏర్పాటు చేయాలని.. ప్రజల దాహార్తిని తీర్చడానికి మంచిని సదుపాయాలు ఏర్పాటు చేయాలని రోగులు కోరుతున్నారు.

## ఇంటి కప్పు కోల్పోయిన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, మే 25 (నేటి శుభోదయ):- విజయవాడలో ఆకస్మాత్తుగా వీచిన గాలి వాన వల్ల నష్టపోయిన ఇళ్ళ బాధితులకు ప్రభుత్వం నుంచి నష్టపహారం అందేలా చేయడమే కాకుండా తాను వ్యక్తిగతంగా కూడా అండగా ఉంటానని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ బాధితులకు భరోసా కల్పించారు. తూర్పులోని 5వ డివిజన్ లో క్రీస్తురాజుపురం నవతా బోస్ ఇంటి వెనుక ప్రాంతంలో ఆదివారం సాయంత్రం కురిసిన వాన, వీచిన ఈదురు గాలులకు దెబ్బతిన్న ఇళ్ళను ఎమ్మెల్యే గద్దె సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ గాలి వాన వల్ల దెబ్బతిన్న కుటుంబాలకు తాను అండగా ఉంటానని చెప్పారు. ఈ ప్రాంతాన్ని రెవెన్యూ అధికారులు పరిశీలించి త్వరగా ప్రభుత్వం పరంగా నష్టపరిహారం అందచేసేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ప్రభుత్వ పరంగా అందే పరిహారంతో పాటుగా తాను కూడా వ్యక్తిగతంగా బాధితులకు అండగా ఉంటానని గద్దె చెప్పారు. నిత్యావసరాలను వెంటనే అందచేసేలా ఎమ్మెల్యే గద్దె తన సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, పార్టీ నాయకులు నందిపాటి దేవానంద్, బచ్చలకూరి అజయ్‌కుమార్, కోడూరు సుబ్రహ్మణ్యం, ఎస్‌కె.షరీఫ్, రాచమళ్ళ ఆంజనేయులు, మాచర్ల ఆనంద్, ఎస్‌కె.మౌలాలీ, కోటివరపు శ్యామ్, మామిడి బాబూరావు, తలపూరి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నా భార్య కు ఈడి నోటీసులు అవాస్తవం- ఎంపీ చిన్ని క్లారిటి

**ఆర్కిటెక్ట్ ఫీజు మాత్రమే, అంతకుమించి ఏమీ లేదు**



విజయవాడ, మే 25 (నేటి శుభోదయ):- విజయవాడ గురునానక్ కాలనీలోని ఎంపీ కార్యాలయంలో ఎంపి కేశినేని చిన్ని ఈడి నోటీసులపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన భార్యకు ఈడి నోటీసులు ఇవ్వడం అవాస్తవమని స్పష్టం చేశారు. నోటీసులు వచ్చింది కేశినేని డెవలపర్స్ కు మాత్రమేనని స్పష్టం చేశారు ఈనెల 27న కంపెనీ ప్రతినిధులు విచారణ అధికారులు ఎదుట హాజరై పూర్తి వివరణ ఇస్తారని వెల్లడించారు. వ్యాపార లావాదేవీ కి సంబంధించిన వివరణ కోరుతూనే ఈడి నోటీసులు పంపిందని చిన్ని తెలిపారు. రాజ్ కేసిరెడ్డికి చెందిన ఇశ్వాని సంస్థ తో కలిసి తాము ఏర్పాటు చేశామని తెలిపారు. ఆ సంస్థ ద్వారా కేవలం 35 లక్షలు మాత్రమే లావాదేవీలు జరిగాయని అన్నారు. రాజ్ కేసిరెడ్డి సంగతి తెలిసిన వెంటనే 2022లోనే తామ సంస్థ నుంచి పూర్తిగా బయటికి వచ్చినట్లు చిన్ని వివరించారు. తాము జరిపిన ఆ లావాదేవీ కేవలం ఆర్కిటెక్ట్ ఫీజు మాత్రమేనని అంతకుమించి ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరగలేదని విషయాన్ని ఈడికి ఇచ్చే వివరణలో స్పష్టంగా చెబుతామని చిన్ని పేర్కొన్నారు. మద్యం స్కామ్ లో తన భార్యకు ఈడి నోటీసులు ఇచ్చిందంటూ జరుగుతున్న ప్రచారాన్ని మీడియా ముఖంగా ఖండించారు. గతంలో పెట్టిన ఆ కంపెనీలో తన భార్య కేవలం ఒక డైరెక్టర్గా మాత్రమే ఉన్నారని ఈడి నోటీసులు పంపింది కేవలం సదరు కంపెనీకేనని తన భార్యకు ఎలాంటి వ్యక్తిగత నోటీసులు రాలేదని చిన్ని అన్నారువైసిపి చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు దీటుగా స్పందిస్తున్న అందుకే తనపై ఈ విధమైన ఆరోపణలు చేస్తున్నారని ఎంపీ చిన్ని అన్నారు ఒక గృహిణిపై ఈ విధమైన ఆరోపణలు చేయడం సరికాదని స్పష్టం చేశారు.

## ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామిక వేత్త రావాలి అన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం: ఎంపీ చిన్ని



విజయవాడ, మే 25 (నేటి శుభోదయ):- అమరావతిలో భాగమైన విజయవాడ నగరంలో అంబేద్కర్ కళాక్షేత్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసి ప్రజలకు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి విజయవాడ ఎంపి కేశినేని చిన్ని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విజయవాడలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్‌లో ఎంపి చిన్ని ప్రసంగిస్తూ, భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఎంఎస్ఎంఈలు నిలుస్తాయని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర 2047, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలు సాధించాలంటే ముందుగా ఎంఎస్ఎంఈలు బలోపేతం కావాలని అన్నారు. చంద్రబాబు నాయుడు దూరదృష్టి కలిగిన నాయకుడని, ఉమ్మడి రాష్ట్రంలో ఆయన ప్రవేశపెట్టిన పవర్ పాలసీ, ఐటీ పాలసీ, మౌలిక వసతుల అభివృద్ధి వంటి చర్యలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. హైదరాబాద్‌లో ఔటర్ రింగ్ రోడ్, మెట్రో, ఎయిర్‌పోర్ట్, జీనోమ్ వ్యాలీ వంటి ప్రాజెక్టులు ఆయన విజన్‌కు నిదర్శనమన్నారు. ప్రపంచాన్ని కరోనా సమయంలో ఆదుకున్న భారత్ బయోటెక్ వంటి సంస్థలు జీనోమ్ వ్యాలీ ద్వారా ఎదగడం గర్వకారణమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుతం "బ్రాండ్ సీబీఎన్" కారణంగానే పెట్టుబడులు వస్తున్నాయని చిన్ని పేర్కొన్నారు

. గతంలో రాష్ట్రం కోల్పోయిన విశ్వాసాన్ని తిరిగి తీసుకొచ్చిన వ్యక్తి చంద్రబాబు నాయుడేనని అన్నారు. రాష్ట్రంలో భారీ స్థాయిలో పెట్టుబడులు, పరిశ్రమలు రావడానికి ఆయన నాయకత్వమే కారణమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఆలోచన యువతకు గొప్ప అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు.

"ఒక కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త" అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. త్వరలో రాష్ట్రానికి భారీ స్థాయిలో ఎంఓయూలు రానున్నాయని, దేశంలోని ప్రముఖ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నాయని వెల్లడించారు. గత రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం సుమారు 35 పారిశ్రామిక విధానాలను తీసుకొచ్చిందని, యువత ఈ అవకాశాలను వినియోగించుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐలలో ఒకటైన 15 బిలియన్ డాలర్ల ఏఐ పెట్టుబడి రాష్ట్రానికి రావడం చంద్రబాబు నాయకత్వ ప్రతిభకు నిదర్శనమని అన్నారు. అదేవిధంగా రిలయన్స్ సంస్థ కూడా ఏఐ డేటా సెంటర్లలో భారీగా పెట్టుబడులు పెట్టబోతుందని పేర్కొన్నారు. విశాఖపట్నం, అనంతపురం, తిరుపతి, అమరావతి వంటి ప్రాంతాల్లో గ్రీన్ ఎనర్జీ, అమోనియా, క్వాంటమ్ కంప్యూటింగ్, ఏఐ డేటా సెంటర్లు, డిఫెన్స్, స్పేస్ సిటీ వంటి భవిష్యత్ రంగాలకు సంబంధించిన పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. ఈ పరిశ్రమల ద్వారా ఎంఎస్ఎంఈలకు విస్తృత అవకాశాలు లభిస్తాయని చెప్పారు. క్లస్టర్ ప్రోగ్రామ్‌ల ద్వారా ప్రతి క్లస్టర్‌లో కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసి చిన్న పరిశ్రమలకు ఊతమిస్తున్నారని తెలిపారు.

ప్రభుత్వంపై మాత్రమే ఆధారపడకుండా, ఐపీఓలు, ఆర్థిక సంస్థలు, పెట్టుబడి అవకాశాలను వినియోగించుకొని ఆంధ్రప్రదేశ్ నుంచి మరిన్ని ఎంఎస్ఎంఈలు ఐపీఓలకు వెళ్లే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలపాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయ సాధనలో అందరూ భాగస్వాములు కావాలని ఎంపీ చిన్ని పిలుపునిచ్చారు.

## అన్న క్యాంటీన్లలో ఆరోగ్యకరమైన వాతావరణం కల్పిస్తున్నాం

వివిఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, మే 25 (నేటి శుభోదయ):- విజయవాడలోని అన్న క్యాంటీన్లలో ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. సోమవారం ఉదయం తన నగర పర్యటనలో భాగంగా బందర్ రోడ్, సూర్యారావుపేట, వన్‌టౌన్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుధ్య నిర్వహణ, శుభ్రత పనులు, ప్రజలకు అందుతున్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వన్‌టౌన్‌లోని గాంధీజీ మహిళా కళాశాల సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. క్యాంటీన్ పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆహారం తీసుకునే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. అలాగే క్యాంటీన్ పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా తరచూ అధికారులు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. ప్రజలు అధిక సంఖ్యలో వచ్చే అన్న క్యాంటీన్లలో తాగునీరు, పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కమిషనర్ తెలిపారు. నగర ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా విజయవాడ నగరపాలక సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు. అంబేద్కర్ స్మృతి వెనుక భాగంలో ఉన్న అంబేద్కర్ కళావేదిక ప్రాంగణాన్ని కమిషనర్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను సమీక్షించి, ప్రాంగణం పూర్తిగా పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో కళావేదిక పరిసర ప్రాంతాల్లో ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

## ప్రజల సమస్యలపై శాఖాధిపతులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

వివిఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, మే 25 (నేటి శుభోదయ):- ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కమిషనర్ పాల్గొని ప్రజల వినతులను స్వీకరించారు. ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కమిషనర్, గతంలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితిని శాఖాధిపతులతో చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. మున్సిపల్ సేవల కోసం రూపొందించిన "పురమిత్ర" యాప్‌లో నమోదవుతున్న ఫిర్యాదులను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను ఒక శాఖ నుండి మరో శాఖకు మళ్లించడం కాకుండా, సంబంధిత అధికారులు స్వయంగా స్పందించి సమస్యలకు పరిష్కారం చూపాలని కమిషనర్ స్పష్టం చేశారు. శాఖలన్నీ పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 13 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో పట్టణ ప్రణాళిక శాఖకు సంబంధించిన అక్రమ నిర్మాణాలు 6, రోడ్ల ఆక్రమణలు వంటి అంశాలపై ఎక్కువ ఫిర్యాదులు నమోదు కాగా, రెవెన్యూ 3, ఇంజనీరింగ్ 2, ప్రజారోగ్య శాఖలకు సంబంధించిన 2 పలు సమస్యలను కూడా ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదును అధికారులు స్వయంగా పరిశీలించి, ప్రజలకు స్పష్టమైన, శాశ్వత పరిష్కారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ డి. చంద్రశేఖర్, ఏ. రవీంద్రరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ (ఇంచార్జ్) సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గోపాలకృష్ణ, ప్రభాకర్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ సి హెచ్ రత్న బాబు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. హరీష్, బయాలజిస్ట్ ఏజే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వేదుళ్ళమ్మ తల్లిని దర్శించుకుని, రూ 30,116 - విరాళం అందించిన రాజానగరం టీడీపీ యువ నాయకులు పెందుర్తి అభిరామ్..



కోరుకొండ. నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిన కొండేపూడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేదుళ్ళమ్మతల్లి జాతర మహోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రాజానగరం టీడీపీ యువ నాయకులు పెందుర్తి అభిరామ్.. ఆదివారం సాయంత్రం అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి రూ 30,116 - విరాళాన్ని జాతర కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కూటమి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అగ్ని ప్రమాద కుటుంబాలకు.. బాపట్ల పట్టణ సీఐ రాంబాబు చేతుల మీదగా ఆసోది జయరామిరెడ్డి మరియు వారి స్నేహితులు ..చేయూత.బాపట్ల నేటి శుభోదయమే 25ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం అందరి బాధ్యతని అని బాపట్ల పట్టణ సీఐ రాంబాబు అన్నారు.సోమవారం బాపట్ల స్థానిక మున్నం వారి పాలెం లో ఆకస్మికంగా జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలకు బాపట్ల పట్టణ పాతపాలెం జయరామిరెడ్డి మరియు వారి స్నేహితులు సహకారంతో నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు, బట్టలు, కూరగాయలు వంట పాత్రలు బాపట్ల పట్టణ సి ఐ రాంబాబు చేతుల మీదగా బాధ్యత కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా సి ఐ రాంబాబు మాట్లాడుతూ తన వంతు సహాయాన్ని అందిస్తానని సి ఐ రాంబాబు అన్నారు అగ్ని బాధితులకు అండగా నిలిచిన ఆసోది జయరామిరెడ్డి నీ వారి స్నేహితులును ఆయన ప్రత్యేకంగా అభినందించారు, ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి సహాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాంబాబు ఆసోది జయరామిరెడ్డి మరియు జయరామిరెడ్డి స్నేహితులు షేక్ రియాజ్ మన్నం వారి పాలెం పెద్దలు , తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద కుటుంబాలకు.. బాపట్ల పట్టణ సీఐ రాంబాబు చేతుల మీదగా ఆసోది జయరామిరెడ్డి మరియు వారి స్నేహితులు ..చేయూత.



బాపట్ల నేటి శుభోదయ మే 25:ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం అందరి బాధ్యతని అని బాపట్ల పట్టణ సీఐ రాంబాబు అన్నారు. సోమవారం బాపట్ల స్థానిక మున్నం వారి పాలెం లో ఆకస్మికంగా జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలకు బాపట్ల పట్టణ పాతపాలెం జయరామిరెడ్డి మరియు వారి స్నేహితులు సహకారంతో నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు, బట్టలు, కూరగాయలు వంట పాత్రలు బాపట్ల పట్టణ సి ఐ రాంబాబు చేతుల మీదగా బాధ్యత కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా సి ఐ రాంబాబు మాట్లాడుతూ తన వంతు సహాయాన్ని అందిస్తానని సి ఐ రాంబాబు అన్నారు అగ్ని బాధితులకు అండగా నిలిచిన ఆసోది జయరామిరెడ్డి నీ వారి స్నేహితులును ఆయన ప్రత్యేకంగా అభినందించారు, ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి సహాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాంబాబు ఆసోది జయరామిరెడ్డి మరియు జయరామిరెడ్డి స్నేహితులు షేక్ రియాజ్ మన్నం వారి పాలెం పెద్దలు , తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ భూముల్లో ఆక్రమణలు నిలిపివేయాలి

- రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని వక్ఫ్ భూముల్లో జరుగుతున్న ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్‌పీవీ) ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గాంధీచౌక్ 36వ డివిజన్ పరిధిలోని పాత ఈద్గా పక్కన ఉన్న ముస్లిం కబ్రిస్థాన్ భూమిలో కమ్యూనిటీ భవన్ నిర్మాణం చేపట్టడం చట్ట విరుద్ధమని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆర్‌పీవీ నాయకులు మాట్లాడుతూ సంబంధిత భూమి తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు చెందిన నోటిఫైడ్ వక్ఫ్ ఆస్తి అని తెలిపారు. వక్ఫ్ చట్టం-1995 నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ నిధులతో నిర్మాణ పనులు చేపట్టడం అన్యాయమని పేర్కొన్నారు. వెంటనే నిర్మాణ పనులను నిలిపివేసి, ప్రభుత్వ నిధుల విడుదలను ఆపాలని, ఇప్పటికే జరిగిన ఆక్రమణలను తొలగించి భూమిని తిరిగి వక్ఫ్ బోర్డు ఆధీనంలోకి అప్పగించాలని వినతిపత్రంలో కోరారు. ఈ అంశంపై జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కలెక్టర్ కు వినతి వినతిపత్రం సమర్పించిన వారిలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక సారథి నగర్ శాఖ కార్యదర్శి షేక్ గౌస్, టూ టౌన్ అధ్యక్షులు అల్లా ప్రకాష్, న్యాయవాది తవ్ సిఫ్, మహమ్మద్ గులాం నబీ, రాజ్యాంగ పరిరక్షణ వేదిక సారథి నగర్ అధ్యక్షులు ఆరిఫ్, నిజాంపేట ఆర్పివి కార్యదర్శి అహ్మద్ భాయ్ హబీబ్ వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా టీడీపీ రాష్ట్ర ఎస్. సి. సెల్. నాయకురాలు ఖండవల్లి లక్ష్మి జన్మదిన వేడుకలు..

- ముఖ్యఅతిథిగా హాజరైన టీడీపీ యువ నేత పెందుర్తి అభిరామ్..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తెలుగుదేశం పార్టీ నాయకురాలు ఖండవల్లి లక్ష్మి జన్మదిన వేడుకలు రాజానగరంలో ఘనంగా జరిగాయి. రాజానగరం, దివాన్ చెరువు పరిసర ప్రాంతాలలో లక్ష్మీ పుట్టినరోజు సందర్భంగా కేకులు కట్ చేసి సంబరాలు జరిపారు. నిరుపేదలకు వస్త్రాల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారు. ఖండవల్లి లక్ష్మీ పుట్టినరోజును పురస్కరించుకుని స్థానిక అన్నా క్యాంటీన్ వద్ద పేదలకు ఉచిత భోజన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఖండవల్లి లక్ష్మి తమ స్వంత నిధులతో ఈ ఉచిత భోజన సౌకర్యాన్ని కల్పించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెందుర్తి అభిరామ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన స్వయంగా ప్రజలకు, పేదలకు భోజనాలను వడ్డించారు. అనంతరం పెందుర్తి అభిరామ్ మాట్లాడుతూ... ఖండవల్లి లక్ష్మి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో పేద ప్రజలకు సేవ చేయడంలో ఆమె ఎప్పుడూ ముందుంటారని, రాబోయే రోజుల్లో ఆమె మరెన్నో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## గోమాత రక్షణ కోసం 'గాయ్ రక్షక్ దళ్'

సయ్యద్ సాదిక్ అలీ




ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశవ్యాప్తంగా గోవుల సంరక్షణ కోసం 'గాయ్ రక్షక్ దళ్' ను ఏర్పాటు చేస్తున్నట్లు రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్‌పీవీ) ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ప్రకటించారు. అక్రమ గోవధం, గోమాంస ఎగుమతులు, పశువుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక గాయ్ రక్షక్ దళ్ పేరుతో ప్రత్యేక బృందాలు నియమిస్తున్నారని తెలిపారు . ఈ బృందాలు భారతదేశంలో గోవధ ఫ్యాక్టరీలకు అక్రమంగా తరలిపోతున్న గోవుల అక్రమ రవాణాను అడ్డుకుంటారని, దేశంలో గోవధ జరగకుండా చర్యలు గైకొంటారని తెలిపారు. అలాగే రాజ్యాంగ పరిరక్షణ వేదిక అనుబంధ సంస్థ అయిన గాయ్ రక్షకు దళ్ కచ్చితంగా ఈ నిబంధనలు పాటిస్తుందని తెలిపారు . గోవాధశాలలకు వెళ్లే వాహనాలను. ఆపి దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో అప్పజెప్పాలని, లేదా దగ్గర్లోని గోషాలకు అప్పజెప్పాలని కోరారు . గోశాలలో ఉన్న పశువుల వివరాలు సేకరించాలని, ప్రతి నెల వాటి వివరాలు పశువర్ధక శాఖ వద్ద ఉంచాలని తెలిపారు. పోలీసు శాఖ వద్ద ఉంచే విధంగా చర్యలు గైకొనాలని, ప్రతి వారం వెటర్నరీ డాక్టర్స్ గోశాలను సందర్శించాలని వాటికి సరి అయిన వైద్యం చేయాలని కోరారు. గోవధ ఫ్యాక్టరీలు ముస్లింల పేర్లతో నడుపుతున్నార ని ఇకముందు ఆ పేర్లను తొలగించి వారి గోమాంస ఫ్యాక్టరీల కుటుంబ సభ్యుల పేర్లు గాని వారి పేర్లు గాని పెట్టుకోవాలని కోరారు . తద్వారా దేశంలో ముస్లింలపై గోవువధ పై ఉన్న అపవాదు తొలగిపోతుందని తెలిపారు . ప్రభుత్వాలు వీటిపై తగిన శ్రద్ధ వహించే విధంగా చర్య గైకోవాలని కోరారు . ఈ దేశంలో గత 11 ఏళ్లుగా సాంస్కృతిక విధ్వంసం జరుగుతున్నందున స్వతంత్ర సంగ్రామంలో అండగా నిలబడ్డది అధికంగా ముస్లింలేనని కష్టకాలంలో నిలబడ్డ ముస్లింలు ఈ దేశ సాంస్కృతిక విధ్వంసాన్ని ఆపడానికి జాతి మత భేదాలను విడనాడి దేశ స్వతంత్ర సమరంలో పాల్గొన్న విధంగా గయ్ రక్షక దళ్ పాల్గొంటుందని తెలిపారు . గోవులను రక్షించడం భారతీయ సంస్కృతి, మానవత్వం, జీవకారుణ్య పరిరక్షణతో సమానమని సంరక్షణ ద్వారా సామాజిక ఐక్యత, రాజ్యాంగ విలువలు బలోపేతం అవుతాయని తెలిపారు . ఈ దేశంలో గోవును ( జాతీయ జంతువుగా) ప్రకటించేదాకా రాజ్యాంగ పరిరక్షణ వేదిక అనుబంధ సంస్థ గాయ్ రక్షక దళ్ దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడుతుందని సయ్యద్ సాదిక్ అలీ తెలిపారు.



## నేటి నుండి ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్ మరమ్మతులు

విజయవాడ, మే 25 (నేటి శుభోదయ):- భక్తులకు మెరుగైన సేవలందించేదుకు గానూ ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్ మరామత్తు పనులు నేటి నుండి ఆంధ్రప్రదేశ్ =డదీ శాఖ వారి ఆధ్వర్యంలో జరుగుతాయని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వికె శీనా నాయక్ తెలిపారు.దేవస్థానం ఘాట్ రోడ్ రిపేర్స్ నిమిత్తం = డదీ శాఖ వారు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 26 నుండి జూన్ 12 వరకు పనులు వివిధ స్థాయిల్లో జరుగుతాయని,= డదీ శాఖ వారు పని స్వభావం రీత్యా పేర్కొన్న ప్రకారం ఘాట్ రోడ్ మూసివేయబడుతుందని శీనా నాయక్ తెలిపారు.పనుల నిమిత్తం ఘాట్ రోడ్ మూసివేసే క్రమంలో శ్రీ కనకదుర్గ నగర్ వైపు భక్తుల రాకపోకలు నిమిత్తం ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

## 'మహానాడు'ను ఘనంగా నిర్వహిద్దాం

-కనివిని ఎరుగని రీతిలో పసుపు పండగను ఘనంగా జరుపుకుందాం

- వర్చువల్ విధానం లో పుట్టపర్తి నియోజకవర్గ కన్వీనర్లు తో పాటు తెదేపా శ్రేణులతో ఈనెల 27 ,28 మహానాడు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి, నేటి శుభోదయ ::: పుట్టపర్తి నియోజవర్గం లో ఈనెల 27,28 న క్లస్టర్ల స్థాయిలో వర్చువల్ గా నిర్వహించే మహానాడు ను అత్యంత విజయవంతంగా నిర్వహిద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెదేపా శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు .పుట్టపర్తి నియోజవర్గంలోని అన్ని మండలాల తెదేపా నేతలు,కన్వీనర్లు, పార్టీ కార్యకర్తలతో వర్చువల్ విధానంలో ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ సమావేశం నిర్వహించారు .తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక వేదిక 'మహానాడు'. ఈ నెల 27, 28 తేదీలలో నియోజకవర్గంలో అన్ని క్లస్టర్లలో పెద్ద ఎత్తున వర్చువల్ విధానంలో జరగనున్న ఈ వేడుకను పార్టీ శ్రేణులంతా ఎంతో సమన్వయంతో, అత్యంత క్రమశిక్షణతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి క్లస్టర్ లో ఎన్టీఆర్ గారికి ఘన నివాళు లర్పించడంతో పాటు, ఎల్ఈడి స్క్రీన్లు, నాణ్యమైన సాంకేతిక ఏర్పాట్లు ఉండాలని సూచించారు. మహానాడుకు హాజరయ్యే తెదేపా శ్రేణులకు అన్ని వసతులు కల్పించాలని హాజరైన టిడిపి కుటుంబ సభ్యులకు మంచి భోజనం సౌకర్యం ,త్రాగునీరు స్నాక్స్ ,తేనీరు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని మండల కన్వీనర్లకు సూచించారు. ప్రతి ఏటా రాష్ట్రవ్యాప్తంగా ఒకచోట ఘనంగా నిర్వహించే మహానాడు ను ఈసారి పొదుపు పాటిస్తూ పెద్ద సంఖ్యలో వాహనాల్లో సర్లే కాకుండా క్షేత్రస్థాయిలోనే ఆయా నియోజకవర్గాల్లో మహానాడు ను జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని ఇది గొప్ప వరమన్నారు. తెదేపా వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలు సమాన స్థాయిలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో స్థాపించిన టిడిపి జాతీయస్థాయిలో ఒక కీలక పాత్రను పోషిస్తుందని కొనియాడారు. తెదేపా అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర యువ నాయకుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వంలో పేదల అభ్యున్నతికి బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ ,ఓసి ,అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడే నాయకత్వం తెదేపా తోని సాధ్యమన్నారు. ఈసారి పశ్చిమ దేశాల్లో జరిగిన యుద్ధ వాతావరణం వల్ల ప్రపంచవ్యాప్తంగా తలెత్తిన ఇంధన కొరకు తో ప్రజలు ఇబ్బంది పడకూడదని దేశంతో క్షేత్రస్థాయిలో ఎంతో పొదుపుగా మహానాడు సమావేశాన్ని ఏర్పాటు చేసుకునే విధంగా రాష్ట్ర పార్టీ అధినాయకత్వం నిర్ణయం మేరకు మహానాడును ఆయా క్లస్టర్లలో వర్చువల్ గా ఏర్పాటు చేసుకోవడం ఎంతో అదృష్టమని ఇది చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందన్నారు. మానాడులో హాజరయ్యే తెలుగు తమ్ముళ్లంతా పసుపు దుస్తులు ధరించాలని , ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత కార్డు తప్పనిసరిగా చేసుకొని రావాలని సూచించారు. క్లస్టర్ స్థాయిలో మహానాడు సభకు ఘనంగా ఏర్పాట్లు చేసుకొని కనీవినీ ఎరుగని రీతిలో సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహానాడు సభకు ఆయా క్లస్టర్ పరిధిలోని ప్రతి కార్యకర్త తప్పనిసరిగా హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. ఎమ్మెల్యే మాజీ మంత్రి నిర్వహించిన వర్చువల్ సమావేశానికి నియోజకవర్గంలోని ఆయా మండలాల కన్వీనర్లు ప్రజా ప్రతినిధులు టిడిపి సీనియర్ నాయకులు, టీడీపీ కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జ్ లు యూనిట్ ఇన్చార్యులు బూత్ కన్వీనర్లు గ్రామ కమిటీ అధ్యక్షులు మహిళా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంద్రకీలాద్రిపై మాక్ డ్రిల్



విజయవాడ, మే 25 (నేటి శుభోదయ):- దేవాదాయ శాఖ కమిషనర్ వారి ఆదేశాల ప్రకారం ఇంద్రకీలాద్రి పై ఫైర్ సేఫ్టీ ఆడిట్ లో భాగంగా అగ్ని ప్రమాద నివారణ చర్యలు గురించి సోమవారం సాయంత్రం మాక్ డ్రిల్ జరిగింది. జిల్లా సహాయక అగ్ని మాపక అధికారి సూర్య ప్రకాశరావు ఆధ్వర్యంలో దేవస్థానం సిబ్బందికి, సెక్యూరిటీ సిబ్బందికి అగ్ని మాపక చర్యలు గురించి వివరించారు.

## హాస్య బ్రహ్మ శ్రీ బ్రహ్మానందం తో 'సురుచి' ఆత్మీయ అనుబంధం



నేటి శుభోదయ :ఆదివారం సాయంత్రం హాస్య బ్రహ్మ, పద్మశ్రీ శ్రీ బ్రహ్మానందం ని వారి స్వగృహంలో కలుసుకునే అద్భుతమైన అవకాశం నాకు (సురుచి ప్రతినిధిగా) దక్కింది. మన 'సురుచి' సంస్థ తరపున ప్రతిష్టాత్మక 'బాహుబలి కాజా', ప్రత్యేక గిఫ్ట్ హ్యాంపర్‌తో వారిని మనసారా సత్కరించుకునే భాగ్యం కలిగింది. కొద్దిరోజుల క్రితం వారు రాజమండ్రి వచ్చినప్పుడు, మన సురుచి బొబ్బట్లు, అరిసెలు కావాలని కోరడంతో వారితో మాట్లాడి పంపించడం జరిగింది. ఆ విషయం తెలిసి మన అధినేత మల్లిబాబు ప్రత్యేకంగా మరికొన్ని సాంప్రదాయ వంటకాలతో పాటు 'సురుచి ఆవకాయ'ను కూడా పంపించారు. ఆ ఆవకాయ రుచికి ముగ్ధులైన బ్రహ్మానందం ఎంతో మెచ్చుకుంటూ వెంటనే మరో రెండు కిలోలు ఆర్డర్ చేశారు. మేము వద్దన్నా వినకుండా, "వ్యాపార నియమాల ప్రకారం అమౌంట్ తీసుకోవాల్సిందే" అని ఆయన సున్నితంగా మందలించడం మన సంస్థ పట్ల ఆయనకున్న గౌరవానికి నిదర్శనం. ఇటీవల హైదరాబాద్‌లో వారి నివాసానికి వెళ్లినప్పుడు, వారు చూపించిన సాదర స్వాగతం, ఆత్మీయత నన్ను ఎంతగానో అబ్బురపరిచాయి. మన 'సురుచి' విశేషాలను కూడా ఎంతో ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఎన్నో అద్భుత విజయాలు సాధించి, పద్మశ్రీ అందుకున్న అంతటి మహానటుడు చూపించిన నిగర్వం, సహృదయం సురుచి కుటుంబానికి ఎప్పటికీ మరువలేని అనుభూతి. మన సురుచి రుచులపై వారు కురిపించిన ఈ అమూల్యమైన అభిమానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు.





## రష్యా, ఇరాన్‌ల నుండి చమురు, గ్యాస్‌లను ఎందుకు కొనుగోలు చేయడం లేదు? కేజ్రీవాల్ మోడీకి ప్రశ్న



న్యూఢిల్లీ : కేవలం రెండు వారాల వ్యవధిలోనే పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగుసార్లు పెరిగాయి. ఇంధన ధరల పెంపుపై ఆప్ పార్టీ జాతీయ కన్వీనర్ మోడీని ప్రశ్నించారు. చాలా చౌకగా లభించే రష్యా, ఇరాన్‌ల నుండి క్రూడాయిల్, గ్యాస్‌ని ఎందుకు దిగమతి చేసుకోవడంలేదని మోడీని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన సోమవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'ఇంధన ధరలు మరోసారి పెరిగాయి. అయినా ముడి చమురు చౌకగా లభించే రష్యా, ఇరాన్‌ల నుంచి ఎందుకు కొనుగోలు చేయడం లేదు? ఇలా కొనుగోలు చేయకపోవడానికి మోడీపై ఉన్న అంత బలవంతం ఏమిటి? అని కేజ్రీవాల్ వీడియో సందేశంలో కేజ్రీవాల్ ప్రధానిని నిలదీశారు. గత 10-15 రోజుల్లోనే పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం ఇది నాలుగోసారి. వీటి ధరలు గత రెండు వారాల్లో రూ. 7.5 నుంచి రూ. 8 వరకు పెరిగింది. అదే ఇతర దేశాల్లో కేవలం రూ. 2.5 రూపాయలు మాత్రమే పెరిగింది. మళ్లీ ఈరోజు (సోమవారం)కూడా పెడ్రటోల్ డీజిల్‌పై ధరలు పెరిగాయి. దీంతో దేశవ్యాప్తంగా సగటున ఒక్కో వస్తువు ధర రూ. 2.5 మేర పెరిగింది అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. 'భారత్‌కు తగిన చమురును తక్కువ ధరకే రష్యా, ఇరాన్‌లు సరఫరా చేయడానికి సిద్ధంగా ఉంటే.. మనమెందుకు ఆ దేశాల నుంచి కొనుగోలు చేయడం లేదు. రెండు మూడురోజుల క్రితం నేను రష్యా, ఇరాన్‌ల నుంచి చమురును, గ్యాస్‌ను కొనాలా అని ప్రజల్ని అడిగినప్పుడు.. 97 శాతం మంది ప్రజలు కొనాలి అని అభిప్రాయపడ్డారు. మరి దేశ ప్రజలు తక్కువ ధరకే ఆయా దేశాల నుంచి కొనమని డిమాండ్ చేస్తున్నప్పుడు.. ప్రధాని మోడీ ఇరాన్, రష్యాల నుంచి కొనుగోలు చేయకపోవడానికి ఉన్న పరిమితులేంటి? వాటి కారణాలేంటి? అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ద్రవ్యోల్బణం వల్ల 140 కోట్ల మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన మోడీ ప్రభుత్వాన్ని ఎక్స్ పోస్టులో విమర్శించారు.

## అంత భావోద్వేగానికి లోనుకావద్దు : సిజెఐ

న్యూఢిల్లీ : భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ ఇటీవల నిరుద్యోగులను కాక్రోచ్‌లతో పోల్చారు. ఆయన వివాదాస్పద వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో కాక్రోచ్ జనతా పార్టీ వైరల్ అయింది. కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమానికి సంబంధించిన పిటీషన్‌ను అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే న్యాయవాదులు మాత్రం ఈ పిటిషన్ విచారణకు పట్టుబడుతుండడంతో సోమవారం న్యాయవాదులనుద్దేశించి సుప్రీం చీఫ్ జస్టిస్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'దానిపై అంత భావోద్వేగానికి గురికావద్దని ఆయన న్యాయవాదుల్ని కోరారు. కోర్టులో రెండు కీలక ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. కోర్టు పరిశీలనలు వాణిజ్యపరంగా ఉపయోగించుకుంటున్నారని ఆరోపిస్తూ ఓ పిల్ దాఖలైంది. కాక్రోచ్ జనతాపార్టీ ప్రచారానికి సంబంధించి సిబిఐ విచారణ కోరుతూ మరొక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ రెండు పిల్‌లపై న్యాయవాదులు కోర్టు ముందు ప్రస్తావించగా ఈ పిటిషన్లను అంత అత్యవసరంగా విచారించాల్సిన ఆవశ్యకత ఏమీ లేదని, వాటిని తగిన సమయంలో పరిశీలిస్తామని సిజెఐ కాంత్, జస్టిస్‌లు జయమల్య బాగ్చీ, వి.ఎం. పంచోలీలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆన్‌లైన్ ఉద్యమం న్యాయవ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీస్తోందని ఎన్ కె గోస్వామి అనే న్యాయవాది వాదించగా.. 'దానికంత భావోద్వేగానికి లోనుకావద్దు' అని సిజెఐ అన్నారు.ు


## భక్తిశ్రద్ధలతో పాలేరు పుణ్యక్షేత్ర మహోత్సవాలు



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: కూసుమంచి మండల పరిధిలోని పాలేరు అద్భుతాల మేరీ మాత పుణ్యక్షేత్రంలో మహోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ ఆధ్వర్యంలో జరుగుతున్న పుణ్యక్షేత్ర మహోత్సవాలలో ఖమ్మం మేత్రాసనం బిషప్ సెక్రటరీ ఫాదర్ విజయ్ కుమార్ దైవ ప్రసంగాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫాదర్ విజయకుమార్ మాట్లాడుతూ ప్రభువు పవిత్రాత్మ వరాలు దేవుని మహిమకోసం , సంఘ అభివృద్ధికోసం ప్రసాదించబడినవని తెలిపారు. దేవుడు తల్లి ద్వారా యేసుక్రీస్తును ఈ లోకానికి పంపించాడని, అలాగే తల్లి మరియమ్మ సమక్షంలో అపొస్తులులపై పవిత్రాత్మను పంపి చర్చిని స్థాపించాడని వివరించారు.పవిత్రాత్మ ద్వారా ఒక వ్యక్తిలో మార్పు సంభవిస్తుందని, అది మానవుడి వల్ల కాదు దేవుని కృప వల్లనే జరుగుతుందని చెప్పారు. పవిత్రాత్మతో నింపబడిన అపొస్తులుల వలె క్రైస్తవులు క్రీస్తుకు సాక్షులుగా ఉండాలని, పవిత్రాత్మ శక్తితో అపొస్తులుల మాదిరిగా అవిశ్రాంతంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. దివ్య పూజాబలి అనంతరం పాలేరు పుణ్యక్షేత్ర డైరెక్టర్ రె. ఫా.కొమ్ము ఆంథోనీ భక్తుల సౌకర్యార్థం పుణ్యక్షేత్ర ఆవరణలో నిర్మించిన స్నానవాటికలు, టాయిలెట్స్, ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం మేత్రాసనం కోశాధికారి ఫాదర్ ఐజక్, ఫాదర్ కొమ్ము అంతోని, ఫాదర్ నవీన్, ఫాదర్ అశోక్, సిస్టర్ జెసింథ సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు. అనంతరం రెండో రోజు వి జె ఫాదర్ టీ శౌరీ , తిరుమలాయపాలెం విచారణ ఫాదర్ తుడుం తోమస్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## "అమెరికా పర్యటన పూర్తి చేసుకుని స్వస్థలానికి విచ్చేసిన వైసీపీ ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు"

**శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ వైసీపీ శ్రేణులు**



తాడేపల్లిగూడెం మే 25 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):::తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ వడ్డి రఘురాం నాయుడు వారి పెద్ద కుమారుడు కృష్ణ కౌశిక్ అమెరికా లోని టెక్సస్ యూనివర్సిటీలో (మీా) మాస్టర్ పూర్తిచేసారు. ఈ సందర్బంగా జరిగిన గ్రాడ్యుయేషన్ వేడుకల్లో వడ్డి రఘురామ్ పాల్గొనేందుకు ఈ నెల 5వ తేదీన అమెరికా కుటుంబ సమేతంగా బయల్దేరి వెళ్లారు. అమెరికా పర్యటన పూర్తి చేసుకుని తిరిగి సోమవారం తాడేపల్లిగూడెం చేరుకున్నారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు వైసీపీ పెంటపాడు మండల అధ్యక్షులు కైగాల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి సూరిబాబు, పెంటపాడు వైసిపి గ్రామ అధ్యక్షుడు బర్ల జయ రాంబాబు, వింజమూరి శ్రీనివాసు, ఉండ్రాజవరపు రాజు ఆయనను తాడేపల్లిగూడెం వైసీపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజ

## పాలేటమ్మ గంగ జాతరకు కట్టుదిట్టమైన భద్రత

**ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు : ఎస్ఐ జయశ్రీ**



చిత్తూరు, మే 25,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలోని ఐరాలలో ఈ నెల 26, 27 తేదీల్లో జరిగే పాలేటమ్మ గంగ జాతరకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఐ జయశ్రీ తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక బృందాలు పనిచేస్తాయని చెప్పారు. జాతర ప్రాంగణంలో సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతర ప్రశాంతంగా జరిగేందుకు ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు.

## ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి చేయాలి

**: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు- వచ్చే వర్షాకాలానికే బేతుపల్లి చెరువుకు గోదావరి జలాలు చేరాలి- డిస్ట్రిబ్యూటరీ కాలువల భూసేకరణలో రైతులు, ప్రజాప్రతినిధులు సహకరించాలి- యాతాలకుంట టన్నెల్ ను పరిశీలించిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్ ను సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు దివాకర్ టిఎస్, అంకిత్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లను వెంట తీసుకొని మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించడం ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నమని అన్నారు. ఏటూరునాగారం నుంచి పాపికొండల వరకు గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఆ జలాలను వినియోగించు కోలేకపోయామని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఖమ్మం సరిహద్దుల వరకు వచ్చినా సిల్ట్ సమస్యలు, ఇతర ప్రాంతాల ఆయకట్టు కారణంగా జిల్లాకు నీరు అందలేదని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కొంత మేర ఉపశమనం ఇచ్చినా, ఖమ్మం జిల్లా ఎత్తైన ప్రాంతంలో ఉండటంతో గోదావరి జలాలను వినియోగించుకోవాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ మాత్రమే మార్గమని తెలిపారు. ఎన్టీఆర్ హయాం నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రతి ముఖ్యమంత్రిని ఖమ్మం జిల్లాకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని కోరుతూ పోరాడానని పేర్కొన్నారు. 1997-98లో నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం రైట్ లైన్ కెనాల్ వరకు లిఫ్ట్ పనులను రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేశామని, అదే సమయంలో దేవాదుల, దుమ్ముగూడెం లిఫ్ట్ ప్రాజెక్టులను ప్రతిపాదించామని తెలిపారు. నిధుల కొరత కారణంగా అప్పట్లో దేవాదుల ప్రాజెక్ట్ మాత్రమే ప్రారంభమైందన్నారు. వైఎస్సార్ హయాంలో దుమ్ముగూడెం ప్రాజెక్టును ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ పేర్లతో తీసుకువచ్చారని, రాష్ట్ర విభజన అనంతరం ఇందిరాసాగర్ హెడ్‌వర్క్స్ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోవడంతో పాటు అవసరమైన అనుమతులు కూడా లేకపోవడంతో ప్రాజెక్ట్ ముందుకు సాగలేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి దుమ్ముగూడెం ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చామని, ఈ ప్రాంతానికి శ్రీ సీతారాములతో ఉన్న అనుబంధం కారణంగా దీనికి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టామని తెలిపారు. 2016లో 13 వేల కోట్ల పరిపాలనా అనుమతులు వచ్చినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో పనులు చాలా నెమ్మదిగా సాగాయని అన్నారు. 100 కిలోమీటర్ల ప్రధాన కాలువ, మూడు పంప్ హౌస్‌లు మాత్రమే పూర్తయ్యాయని, ప్రస్తుతం నాలుగో పంప్ హౌస్ పనులు కొనసాగుతున్నాయని, వాటిని పూర్తి చేస్తామని చెప్పారు. సత్తుపల్లి ట్రంక్‌లో భాగమైన యాతాలకుంట టన్నెల్ ద్వారానే ప్రధాన కాలువ నుంచి నీరు సరఫరా అవుతుందని వివరించారు.గత ప్రభుత్వం టన్నెల్ నిర్మించాలా, పైపులైన్ వేయాలా అనే విషయంలో నిర్ణయం తీసుకోలేదని, భద్రాచలం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తీసుకువచ్చి పెండింగ్ పనులను ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై 10 వేల కోట్లు ఖర్చు చేశామని, మరో 7 నుంచి 8 వేల కోట్లు వెచ్చిస్తే కాలువల పనులు పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు.రాజీవ్ లింక్ కాలువను ఆరు నెలల్లో పూర్తి చేశామని, వచ్చే జూన్ నాటికి గోదావరి జలాలతో వైరా ప్రాజెక్టును నింపి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. యాతాలకుంట టన్నెల్ పూర్తైతే మరో లక్ష ఎకరాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు.యాతాలకుంట టన్నెల్ పనులు 16 నెలల క్రితం ప్రారంభమై, ఏజెన్సీ అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందించారు. టన్నెల్ లైనింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని, రెండు వైపులా పనులు వేగవంతం చేయాలని సూచించారు. వచ్చే వర్షాకాలానికే యాతాలకుంట టన్నెల్ ద్వారా గోదావరి జలాలు బేతుపల్లి చెరువుకు చేరాలనేది తన కోరిక అని అన్నారు.ప్రధాన కాలువ భూసేకరణ పూర్తి చేసిన కలెక్టర్ లకు మంత్రి అభినందనలు తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల కోసం ఇంకా 11వేల ఎకరాల భూమి అవసరమని, భూసేకరణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కాలువలను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపిందని తెలిపారు.మొదట పినపాక, తరువాత కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ ఏడాదిలోనే ప్రయోజనం చేకూరుతుందని, కాలువల పనులు త్వరగా పూర్తవ్వాలంటే ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు రైతులతో సమన్వయం చేసి భూసేకరణకు సహకరించాలని కోరారు.యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే ఎమ్మెల్యేలు, కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని ఏజెన్సీకి సూచించారు. భూమి ఇచ్చిన రైతులకు మంచి పరిహారం అందిస్తున్నామని, ప్రాజెక్ట్ కోసం రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మొత్తం 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, జూలూరుపాడు టన్నెల్ పూర్తైతే పాలేరు వరకు గోదావరి జలాలు చేరుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 లక్షల ఎకరాలు సాగునీటి పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు.జూలూరుపాడు టన్నెల్ టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, యాతాలకుంట టన్నెల్ లైనింగ్ అనంతరం జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం అవుతాయని అన్నారు. భూసేకరణ సమస్యలను త్వరగా పరిష్కరించి పనులు పూర్తి చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు స్థానిక ఎమ్మెల్యేలు, రైతుల సహకారంపైనే ఆధారపడి ఉన్నాయని చెప్పారు.గోదావరి జలాలు అందితే ఆయిల్‌పామ్ సాగు విస్తృతంగా పెరుగుతుందని, రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని మంత్రి తెలిపారు. ఉద్యాన పంటలకు తక్కువ నీరు సరిపోతుందని, ఒక ఎకరం వరి సాగు నీటితో ఐదు ఎకరాల ఆయిల్‌పామ్ సాగు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వరి సాగులో ఎరువులు, మార్కెటింగ్, అకాల వర్షాలు రైతులను ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు. దేశంలో ప్రతి పంటను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని, వరి, మొక్కజొన్న, జొన్నలు, సన్‌ఫ్లవర్ వంటి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవుతున్నా యని విమర్శించారు. డీజిల్ సరఫరా, హమాలీల కొరత, గన్నీ బ్యాగుల సరఫరా తగ్గినా తెలంగాణ దేశంలో అత్యధిక ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా నిలిచిందన్నారు.కేంద్ర ప్రభుత్వం కేవలం కనీస మద్దతు ధర ప్రకటిస్తోందే తప్ప పంటలను కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రైతుల సమస్యలను రాజకీయాలకు ఉపయోగించు కోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వసుంధర, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఉపయుక్తంగా శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులు

**- శతక పద్య కంఠస్థ పోటీలో ప్రతిభ చాటిన చిన్నారులు- విజేతలకు బహుమతులను అందజేసిన శ్రీ గిరి దేవ స్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి**





ఒంగోలు, నేటి శుభోదయ :::విద్యార్థులలో నైతిక ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే లక్ష్యంతో 2025 ఆగస్టు 17వ తేదీ గోకులాష్టమి పర్వదినం నాడు ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చిన్మయ మిషన్ తోడ్పాటుతో శ్రీగిరి గో క్షేత్ర భవన్ లో ప్రారంభమైన శ్రీగిరి చిన్మయ బాలవిహార్ శిక్షణా తరగతులు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా సాగుతున్నాయి, శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ రాజీవ్ నేతృత్వంలో ప్రతి ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి 11:30 వరకు నిర్వహిస్తున్న శ్రీగిరి చిన్మయ బాలవిహార శిక్షణ తరగతులు విద్యార్థులకు ఎంతో విజ్ఞానాన్ని అందిస్తున్నాయి. భారత భాగవత రామాయణాలతో పాటు భగవద్గీత హనుమాన్ చాలీసా, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో శిక్షణ ఇస్తున్నారు,నీతి శతకాలపై కూడా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి కంఠస్థ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమానికి కూడా నిర్వాహకులు శ్రీకారం చుట్టారు, చిన్మయా మిషన్ ప్రబోధకులతోపాటు పలువురు స్వచ్ఛందంగా తమ సహకారాన్ని అందజేస్తున్నారు. శ్రీగిరి చిన్మయ బాలవిహార్ శిక్షణ తరగతుల వల్ల విద్యార్థులలో సానుకూల దృక్పథం పెంపొందడంతోపాటు వారి ధారణ శక్తి కూడా వృద్ధి చెందుతున్నది, అలాగే పెద్దలను తల్లిదండ్రులను గౌరవించడం వంటి సంస్కార భావాలు కూడా విద్యార్థులలో వృద్ధి చెందుతున్నాయి. ఇది విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు ఎంతో సంతోషాన్ని కలుగచేస్తున్నది, శ్రీ గిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో భాగంగా విద్యార్థులకు మరింత ఉపయోగంగా ఉండే అంశాలలో శిక్షణ ఇచ్చేందుకు నిర్వాహకులు కృషి చేస్తున్నారు,శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో భాగంగా విద్యార్థులకు ఆదివారం వేమన శతకం పై పద్య కంఠస్థ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు, పలు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఎస్ పద్మావతి పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు, వేమన శతక పద్యాల కంఠస్థ పోటీలో ఆలూరు శ్రీనిధి ప్రథమ బహుమతిని, కె హారిక ద్వితీయ బహుమతిని, ఏ నిరంజన్ రాజు కన్సోలేషన్ బహుమతిని సాధించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మ కర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలను అభినందించడంతోపాటు వారికి బహుమతులను అంద చేసారు. టీటీడీ ధర్మాచార్య ఎం వి ఎస్ శాస్త్రి నిర్వహణా సహకారం అందించారు.ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ చిన్మయ మిషన్ తోడ్పాటుతో ప్రతి ఆదివారం శ్రీగిరి గో క్షేత్ర భవన్ లో పాఠశాలల విద్యార్థులకు శ్రీగిరి చిన్మయ బాలవిహార్ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మానవీయ విలువలు వ్యక్తిత్వ వికాసం దేశభక్తి వంటి అంశాలపై కూడా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. తెలుగు భాషా సాహిత్య సంస్కృతులపై క్విజ్ పోటీలను కూడా నిర్వహించనున్నట్లు ఆలూరు ఝాన్సీ రాణి తెలిపారు. శ్రీగిరి చిన్మయ బాలవిహార్ శిక్షణా తరగతుల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృషి చేయాలని ఆలూరు ఝాన్సీ రాణి విజ్ఞప్తి చేసారు.



# సాహిత్యమూ శాస్త్రమూ

'సహితస్య భావః సాహిత్యం' అని సాహిత్యానికి నిర్వచనం. శబ్దార్థాల సుందర సమన్వ యమే సాహిత్యం. 'శాసనాత్ శాస్త్రం' అని శాస్త్రానికి నిర్వచనం. శాస్త్రం -- ఏదైనా విషయాన్ని బోధించి, నియంత్రించి, మార్గనిర్దేశం చేస్తుంది. సాహిత్యం మనసును తీర్చిదిద్దుతుంది. శాస్త్రం మేధస్సుకు పదును పెడుతుంది. శాస్త్ర సాహిత్యాలు పరస్పర పూరకాలు. 'సాహిత్యం, సీతాకోక చిలుకలు-- ఈ రెండు మాత్రమే మనిషికి తెలిసిన తీయని అభిరుచులు' అన్నాడు రష్యన్--అమెరికన్ రచయిత వ్లాదిమిర్ నబొకోవ్. సాహిత్యాన్నీ, సీతాకోక చిలుకలనూ ఒకే గాటన కట్టాడంటే, అతడికి ఎంతటి సౌందర్యాభిరుచి ఉండి ఉండాలి?! సాహిత్యాన్ని యాంత్రికంగా చదవడం, సాహిత్యంలోని సమస్త ప్రక్రియలను అధ్యయనం చేయడం, సాహిత్యాన్ని గురించి అనర్గళంగా ఉపన్యాసాలు చేయడం మాత్రమే చాలదు; సాహిత్యాన్ని ఆస్వాదించగలిగే లక్షణం కూడా ఉండాలి. అదే లేకపోతే, ఎంత సాహిత్యం చదివినా దండగే! సాహిత్యాన్ని అధ్యయనం చేసిన పండిత ప్రకాండుల్లో చాలామందికి సాహిత్యాన్ని ఆస్వాదించడం చేతకాదు. అలాంటి వారిని ఉద్దేశించే, 'అతనికి సాహిత్యం గురించి సమస్తం తెలుసు, సాహిత్యాన్ని ఎలా ఆస్వాదించాలో తప్ప' అని చెణుకు విసిరాడు అమెరికన్ రచయిత జోసెఫ్ కెల్లర్. సాహిత్యం మనోవ్యాపారం. సాహిత్యం మనిషికి విలువలు నేర్పుతుంది. సమాజాన్ని అర్థం చేసుకోవడం నేర్పుతుంది. జీవితం పట్ల అవగాహన పెంచుతుంది. సాహిత్యం వల్ల భాషా నైపుణ్యం మెరుగుపడుతుంది. ఊహాశక్తి, సృజనాత్మకత పెరుగుతాయి. శాస్త్రం బుద్ధివ్యాపారం. శాస్త్రం మనిషికి తార్కికత నేర్పుతుంది. వాస్తవికతను నేర్పుతుంది. ప్రయోగాత్మక దృక్పథాన్ని అలవరుస్తుంది. సాంకేతిక పురోగతికి పునాదులు వేస్తుంది. శాస్త్ర సాహిత్యాలు పరస్పర ప్రేరకాలు కూడా! ప్రపంచ సాహిత్యాన్ని పరిశీలిస్తే, సాహిత్యం శాస్త్ర పురోగతికి ప్రేరణ కలిగించిన ఉదంతాలు కోకొల్లలుగా కనిపిస్తాయి. మనిషి స్వేచ్ఛాపిపాసి. మనిషి ఊహలకు రెక్క లొచ్చి, ఆకాశం అంచుల వరకు విహరిస్తాయి. స్వేచ్ఛగా ఆకాశంలో విహరించడానికి మనిషికి రెక్కలుంటే బాగుండు, కనీసం



రెక్కల వాహనం ఏదైనా అందుబాటులో ఉండే బాగుండు అనే ఆలోచనలు పురాణకాలం నుంచే ఉన్నాయి. రామాయణంలోని పుష్పక విమానం మనకు తెలిసినదే! గ్రీకు పురాణాల్లో డెడలస్ అనే శిల్పి, అతడి కొడుకు ఇకారస్ దురదృష్టవశాత్తు చెరసాల పాలవుతారు. బందిఖానా నుంచి తనతో పాటు తన కొడుకును తప్పించడానికి డెడలస్ పక్షి ఈకలు, తేనెటీగల మైనం ఉపయోగించి మనిషి తొడుక్కోగల రెక్కలు తయారు చేస్తాడు. పురాణకాలం నాటి ఈ ఊహలు శాస్త్ర పరిశోధన లకు ప్రేరణనిచ్చాయి. తర్వాతి కాలంలో ఇటాలియన్ బహుముఖ ప్రజ్ఞాశాలి లియొనార్డో ద వించీ 'ఆర్నిథాప్టర్' అనే ఎగిరే యంత్రాన్ని రూపొందించాడు. అది పెద్దగా ఫలించ లేదు. ఆ తర్వాత అమెరికన్ ఇంజినీర్లు రైట్ సోదరులు విమానాన్ని రూపొందించి, మనిషి ఊహలకు భౌతికంగా రెక్కలివ్వడంలో కృతకృత్యులయ్యారు. సాహిత్యమే లేకుంటే, మనకు విమానాలు అందుబాటులోకి వచ్చేవేనా?! ఇలాంటివే మరికొన్ని ఉదాహరణలు ఉన్నాయి.

మనిషి చంద్రుడిపై కాలు మోపడానికి శతాబ్దం ముందే, ఆ ఊహను ఫ్రెంచ్ సాహితీవేత్త జూల్స్ వెర్న్ తన నవల 'ఫ్రమ్ ది ఎర్త్ టు ద మూన్'లో రాశాడు. ఇంగ్లిష్ రచయిత హెచ్‌జీ వెల్స్ అణ్వాయుధాల ముప్పును తొలి అణుబాంబు దాడికి మూడు దశాబ్దాలకు ముందే తన 'ద వరల్డ్ సెట్ ఫ్రీ' నవలలో ఊహించాడు. శాస్త్ర పరిణామాన్ని సాహిత్యం ఊహించడం కొత్తకాదు గాని, సాహిత్యం గురించి ఇప్పుడిప్పుడే శాస్త్ర పరిశోధనలు ఊపందుకుంటున్నాయి. ఇటాలియన్ కవి డాంటే కావ్యం 'డివైన్ కామెడీ'లో భూగర్భశాస్త్ర విశేషాల గురించి ఇటీవల వియన్నాలో జరిగిన యూరోపియన్ జియోసైన్సెస్ యూనియన్ జనరల్ అసెంబ్లీలో ఒక పరిశోధన పత్రాన్ని విడుదల చేయడం ఇందుకు ఒక తాజా ఉదాహరణ. 'డాంటే సాహితీవేత్త మాత్రమే కాదు, భూభౌతిక శాస్త్రవేత్త కూడా!' అని మార్షల్ యూనివర్సిటీ ఇంగ్లిష్ ప్రొఫెసర్ టిమోతీ బర్బరీ ఈ పరిశోధన పత్రంలో వ్యాఖ్యానించడం విశేషం. ప్రపంచంలో శాస్త్ర సాహిత్యాల సమన్వయానికి ఇదొక ముందడుగు.

# రూటు మార్చిన మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా....





తమన్నా భాటియా. ముందు చిన్న హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మిల్కీ బ్యూటీ చాలా తక్కువ టైమ్ లోనే స్టార్ హీరోలందరి సరసన జత కట్టి స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగారు. అయితే గత కొన్నాళ్లుగా తమన్నా బాలీవుడ్ లో బాగా బిజీ అయిపోయిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ బిగ్ బడ్జెట్ సినిమాల్లో ఎక్కువగా ఐటెం సాంగ్స్ చేస్తూ అలరిస్తున్నారు తమన్నా. బాలీవుడ్ బయోపిక్ లో తమన్నా గత కొన్నాళ్లుగా తమన్నాను ఎక్కువగా ఐటెం సాంగ్స్ లోనే ఆడియన్స్ చూస్తూ వచ్చారు. అలాంటి తమన్నా ఇప్పుడు తన రూట్ ను మార్చి ఓ బాలీవుడ్ బయోపిక్ లో కీలక పాత్ర చేస్తున్నారు. లెజండరీ డైరెక్టర్ వి. శాంతారామ్ జీవిత చరిత్ర ఆధారంగా బాలీవుడ్ లో ఓ సినిమా తెరకెక్కుతుండగా అందులో శాంతారామ్ రెండో భార్య, ఒకప్పటి నటి అయిన జయశ్రీ గడ్కర్ పాత్రలో తమన్నా కనిపించనున్నారు. వింటేజ్ వైబ్ ను తీసుకొచ్చిన మిల్కీ బ్యూటీ రీసెంట్ గా మేకర్స్ ఆ సినిమా నుంచి తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేయగా, అందులో తమన్నా వింటేజ్ సెటప్ లో చీర కట్టులో ఎంతో అందంగా మెరిశారు. ఇంకా చెప్పాలంటే తమన్నా ఆ పోస్టర్ లో ఒక వింటేజ్ నటి యొక్క వైబ్ ను తీసుకొచ్చారు. కెరీర్లో ఇప్పటివరకు ఎక్కువగా గ్లామరస్ రోల్స్ చేసిన తమన్నా రీసెంట్ గా ఎక్కువగా ఐటెం సాంగ్స్ చేస్తూ వచ్చి, ఇప్పుడు సడెన్ గా ఓ బయోపిక్ లో కీలక పాత్ర కు ఎంపికవడం విశేషమనే చెప్పాలి. మరి రెగ్యులర్ గా తమన్నాను గ్లామరస్ లుక్స్ లో చూడటం అలవాటు చేసుకున్న ఆడియన్స్ ను తమన్నా ఈ సినిమాతో ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి. అయితే నటిగా తమన్నా ఇప్పటివరకు ఎప్పుడూ ఫెయిలైంది లేదు. తన వద్దకు వచ్చిన పాత్రకు 100% న్యాయం చేసే తమన్నా మరి ఈ బయోపిక్ తో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటారో చూడాలి. అభిజీత్ శిరీష్ దేశ్ పాండే దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.

# దేశీ నైట్స్.. లుక్స్ తో చంపేస్తున్న బాలయ్య బ్యూటీ!



సమయం దొరికితే చాలు వెకేషన్స్ అంటూ ఎంజాయ్ చేస్తున్న హీరోయిన్స్ అటు డే టైం లోనే కాకుండా ఇటు నైట్ టైమ్స్ లో కూడా నగర అందాలను చూస్తూ.. ఆస్వాదిస్తూ గ్లామర్ తో అభిమానులను కూడా అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే బాల్కనీలో పౌర్ణమి వెన్నెలలో చల్లని గాలులకు మరింత హీట్ పుట్టించేలా అందంగా ముస్తాబయి అందరి మనసులు దోచుకుంటోంది ప్రముఖ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్. మెరూన్ రెడ్ కలర్ చీర కట్టి అందాలు ఆరబోస్తూ.. బాల్కనీలో నగర అందాలను ఆస్వాదిస్తూ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. పైగా ఈ ఫోటోలకు దేశీ లుక్స్ అంటూ జోడించిన క్యాప్షన్ విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇక ఈ మధ్యకాలంలో ఎక్కువగా గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రగ్యా జైస్వాల్ మరొకసారి మేడ మీద నుంచి అందాలు ఆరబోయడంతో అభిమానులు ఈమె అందానికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.. ప్రగ్యా జైస్వాల్ అందం చూసి అభిమానులు ఒక్కొక్కరు ఒక్కో విధంగా కామెంట్ చేస్తూ ఆమెపై తమ ప్రేమను పంచుకుంటున్నారు. మొత్తానికైతే ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రగ్యా జైస్వాల్ మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జన్మించింది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్ లో చదివింది. అలాగే సింబయాసిస్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న రోజుల్లోనే వివిధ రకాల అందాల పోటీలలో పాల్గొని విజయవంతమైన మోడల్గా ఎదిగింది. కళా, సంస్కృతి రంగంలో ఈమె సాధించిన విజయానికి గానూ 2014 జనవరి 22న సింబయాసిస్ సాంస్కృతిక్ పురస్కారం కూడా లభించింది. 2008లో సెమినా మిస్ ఇండియా అందాల పోటీల్లో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ ఫ్రెండ్ ఆఫ్ ఎర్త్ టైటిల్స్ ను సొంతం చేసుకుంది . అంతేకాదు డాబర్ వాటిక , మిలీనియం హైపర్ మార్కెట్ ఫర్ దుబాయ్, రిలయన్స్ డిజిటల్ ఎఫ్బీబి వంటి ఎన్నో పాపులర్ బ్రాండ్స్ కి అంబాసిడర్ గా కూడా చేసింది. అలా పాపులారిటీ సొంతం చేసుకున్న ప్రగ్యా జైస్వాల్ తొలిసారి 2014లో తెలుగు, తమిళ్ ద్విభాష చిత్రమైన డేగాలో అవకాశం అందుకుంది. ఆ తర్వాత టిట్టు ఎంబీఏ అనే హిందీ సినిమాతో బాలీవుడ్లోకి అడుగుపెట్టిన ఈమె 2015లో తెలుగులో వచ్చిన మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాతో ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోకపోయినా ఆ తర్వాత క్రిష్ దర్శకత్వంలో వచ్చిన కంచె సినిమాలో నటించింది. ఈ సినిమాతో మంచి పేరు కూడా సొంతం చేసుకుంది. నిజానికి క్రిష్ గతంలో తీసిన గబ్బర్ ఈజ్ బ్యాక్ అనే సినిమాలో పాత్ర కోసం ఆడిషన్ ఇచ్చింది. కానీ ఆ పాత్ర ఆమెకు లభించలేదు. అందుకే క్రిష్ తన తదుపరి చిత్రంలో ఈమెకు అవకాశం కల్పించారు. ఇక అఖండ, డాకు మహారాజ్ సినిమాలతో భారీ పాపులారిటీ అందుకున్న ఈమె.. ఇప్పుడు మళ్లీ స్టార్ హోదాను దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది.

# అంతర్జాతీయ వేదికపై మరోసారి.. అరుదైన ఘనత సాధించిన రష్మిక!



పేరుకే కన్నడ బ్యూటీ.. నేడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. అందం అభినయంతో కాదు నటనతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది ఈ చిన్నది.. నేడు పాన్ ఇండియా స్టార్ హీరోయిన్గా చలామణి అవుతున్న ఈమె.. గత మూడు సంవత్సరాలుగా వరుస చిత్రాలతో.. ఊహించని విజయాలతో.. బాక్సాఫీస్ కలెక్షన్స్ తో స్టార్ హీరోల రికార్డులను కూడా బ్రేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు.

## అంతర్జాతీయ వేదికపై రెండవసారి..

పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, సికందర్ , ది గర్ల్ ఫ్రెండ్, కుబేర ఇలా వరుస పెట్టి సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ వసూలు చేస్తూ.. బాక్సాఫీస్ క్వీన్ గా పేరు సొంతం చేసుకుంది రష్మిక మందన్న . ఇదిలా ఉండగా అటు కెరియర్ పరంగా బిజీగా మారిన ఈమె.. ఇటు వ్యక్తిగతంగా తన ప్రాణ స్నేహితుడైన విజయ్ దేవరకొండ తో ఏడడుగులు కూడా వేసింది. ఇక ఇప్పుడు వివాహితగా మారిన తర్వాత తన భర్త విజయ్ దేవరకొండ తో కలిసి చేస్తున్న తొలి చిత్రం రణబాలి. ఇప్పటికే ఈ సినిమాలోని రాయలసీమ ప్రాంతానికి సంబంధించి షూటింగ్ షెడ్యూల్ ను పూర్తి చేసుకున్నారు. మరొకవైపు మైసా అనే సినిమాలో కూడా నటిస్తోంది రష్మిక . ఇలా కెరియర్ పరంగా వరుస చిత్రాలతో బిజీగా మారిన ఈమె తాజాగా మరోసారి అంతర్జాతీయ వేదికపై కనిపించనుంది. అంతేకాదు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న మొట్టమొదటి భారతీయ సినీ నటిగా పేరు కూడా సొంతం చేసుకుంది రష్మిక.

## ఇండియా స్వీట్ హార్ట్ గా రష్మిక..

పూర్తి వివరాల్లోకి వెళితే.. జపాన్ లోని టోక్యోలో మే 23వ తేదీన జరగనున్న " క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 2026"లో రష్మిక ప్రజెంటర్ గా వ్యవహరించబోతోంది. ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈమె రెండవసారి కనిపించడం గమనార్హం.. 2024 లోనే ఈమె ఈ అవార్డ్స్ వేడుకల్లో ప్రజెంటర్ గా సందడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకసారి ఈ అవకాశం అందుకోవడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు ఈ ప్రతిష్టాత్మక వేదికపై వరుసగా రెండుసార్లు అవార్డులు అందజేస్తున్న తొలి భారతీయ నటిగా రష్మిక చరిత్ర సృష్టించింది. పైగా పుష్ప సినిమాతో జపాన్ లో భారీ క్రేజ్ సంపాదించుకున్న ఈమెను క్రంచీరోల్ సంస్థ "ఇండియా స్వీట్ హార్ట్" గా అభివర్ణించింది.

## పుష్ప మూవీ తోనే సాధ్యం..

ఇకపోతే ఈ క్రెడిట్ మొత్తం పుష్ప సినిమాకే లభిస్తుందని అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఎందుకంటే పుష్ప సినిమాలో శ్రీవల్లి పాత్రతో అందరినీ ఆకట్టుకుంది రష్మిక. జపాన్లో ఈ సినిమా విడుదల చేసినప్పుడు శ్రీవల్లి పాత్రకు అక్కడి జపాన్ ఆడియన్స్ ఫిదా అయిపోయారు. ఆమెకు విపరీతమైన ఫాలోయింగ్ కూడా వచ్చేసింది. ఈ నేపథ్యంలోనే అక్కడి సోషల్ మీడియా ఫాలోయింగ్ చూసి నిర్వాహకులు ఈమెను వరుసగా మళ్లీ ఆహ్వానించినట్లు తెలుస్తోంది . ఏది ఏమైనా భారతీయ నటీమణులు ఇలా గ్లోబల్ స్టార్లుగా ఎదుగుతున్నారు అనడానికి రష్మిక మరో ఉదాహరణగా నిలిచింది అని చెప్పవచ్చు. ఇప్పటికే ఆస్కార్ వేదికపై ప్రియాంక చోప్రా రెండవసారి కనిపించి సంచలనం సృష్టించింది.

# సమంత స్టన్నింగ్ లుక్‌కి ఫ్యాషన్ ప్రపంచం ఫిదా!





టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సమంత తాజాగా ఓ స్టన్నింగ్ లుక్‌తో సోషల్ మీడియాను షేక్ చేసింది. జీక్యూ పవర్ లిస్ట్ 2025 ఈవెంట్‌కు హాజరైన సందర్భంలో ఆమె ధరించిన నెట్ డిజైన్ హై స్లిట్ గౌన్ లుక్‌కి నెటిజన్లు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. బ్లాక్ కాంబినేషన్‌లో మెరిసిన ఈ డ్రెస్‌కు మ్యాచింగ్ మేకప్, స్ట్రెయిట్ హెయిర్ స్టైల్ తో తన యాటిట్యూడ్‌ను మరింతగా హైలైట్ చేసింది. ఈ ఫొటోషూట్‌లో సమంత అటిట్యూడ్, కాన్ఫిడెన్స్, స్టైల్ అన్నీ కలిపి ఫ్యాషన్ మ్యాగజైన్ కవర్‌కి సూట్ అయ్యేలా ఉన్నాయి. ఆమె ఈ లుక్‌లో కేవలం గ్లామర్‌తోనే కాదు, తనలో ఉన్న స్ట్రాంగ్ వైబ్ ని చూపించగలిగింది. నెట్ మెష్ డిజైన్‌తో ఉన్న ఈ డ్రస్సుకు స్లిట్ కట్ ఆకర్షణీయంగా ఉండి, సామంత యొక్క బోల్డ్ లుక్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టింది. ఈ ఫొటోలు చూసిన అభిమానులు "ఈ లుక్‌తోనే మళ్లీ ట్రెండ్ లోకి వచ్చేసింది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. కెరీర్ పరంగా చూస్తే... తాజాగా ఆమె 'బంగారం' అనే సినిమాలో నటిస్తోంది. ఇది ఆమె కామ్‌బ్యాక్ మూవీగా ట్రీట్ అవుతోంది. అంతేకాదు, ఓ ఇంటర్నేషనల్ వెబ్ సిరీస్ అయిన 'రక్త బ్రహ్మాండ'లో కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ఇటీవల మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడిన సామ్ కొంతకాలం విరామం తీసుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెట్టింది. తన ఫిట్‌నెస్ ప్రయాణంలో భాగంగా వ్యాయామం, ధ్యానం, వైద్య చికిత్సలను పక్కాగా అనుసరిస్తూ, ఇప్పుడు మళ్లీ షూటింగ్‌కి సిద్ధమవుతోంది. "ఆరోగ్యం కోల్పోయినప్పుడే మన అసలు బలాన్ని గుర్తించగలం" అంటూ గతంలో చెప్పిన సామ్ ఇప్పుడు మళ్లీ తన పని పట్ల కమిట్‌మెంట్ చూపిస్తూ, అన్ని ఫ్రంట్‌లలో ముందుకు వెళ్తోంది. ఈ తాజా లుక్‌ద్వారా ఆమె ఇప్పటికీ ఫ్యాషన్ ఐకాన్‌గా నిలిచినట్టు మరోసారి ప్రూవ్ చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫొటోలు ఇప్పటికే లక్షల్లో లైక్స్ సంపాదించాయి. కామెంట్లలో అభిమానులు ఆమె స్టైల్, గ్లామర్, గ్రేస్‌పై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు.

# నభా నటేష్ అందాల తుఫాన్.. ఈసారి హాట్‌నెస్ పీక్‌లో!



తెలుగు తెరపై తనదైన ముద్ర వేసిన అందాల భామ నభా నటేష్, తాజాగా సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది. బ్లాక్ కలర్ శారీలో తన హాట్ అందాలను ఆరబోస్తూ ఆమె ఇచ్చిన స్టిల్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. కొన్ని రోజుల తర్వాత రీ-ఎంట్రీ ఇచ్చిన ఈ 'ఇస్మార్ట్' పిల్ల, వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉండటమే కాకుండా.. గ్లామర్ డోస్ పెంచి అభిమానుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. అసలు ఆ ఫోటోల విశేషాలేంటో చూద్దాం.

## బ్లాక్ శారీలో నభా మెరుపులు.. వైరల్ అవుతున్న ఫోటోలు:

నభా నటేష్ అంటేనే ఒక ఎనర్జీ. సినిమాల్లోనే కాదు, సోషల్ మీడియాలో కూడా ఆమె చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లాక్ కలర్ శారీలో అదిరిపోయే ఫోటోషూట్ చేసింది. తన నడుము ఒంపులు, ఎద అందాలు హైలెట్ అయ్యేలా ఆమె ఇచ్చిన బోల్డ్ స్టిల్స్ చూసి నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. "బ్లాక్ బ్యూటీ అంటే నీవే నభా" అంటూ కామెంట్స్ సెక్షన్‌ను నింపేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.

## నన్ను దోచుకుందువటే నుండి ఇస్మార్ట్ శంకర్ వరకు:

కన్నడ సోయగం అయిన నభా, 2018లో 'నన్ను దోచుకుందువటే' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా, పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' ఆమె దశను మార్చేసింది. ఆ సినిమాలో తెలంగాణ యాసలో మాట్లాడుతూ, మాస్ లుక్‌లో నభా చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఇక ఆ ఒక్క సినిమాతో ఓవర్‌నైట్ స్టార్ అయిపోయిన ఈ బ్యూటీ, వరుసగా క్రేజీ ఆఫర్లను దక్కించుకుని తెలుగు ప్రేక్షకుల ఫేవరెట్ హీరోయిన్‌గా మారిపోయింది.

## ప్రమాదం నుంచి కోలుకుని.. అదిరిపోయే రీ-ఎంట్రీ:

కెరీర్ ఫుల్ స్వింగ్‌లో ఉన్న సమయంలోనే నభాకు ఒక చిన్న యాక్సిడెంట్ జరిగింది. దీనివల్ల ఆమె కొంతకాలం పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చి బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. ఆ గ్యాప్ తర్వాత మళ్ళీ ఫుల్ ఎనర్జీతో రీ-ఎంట్రీ ఇచ్చింది. ఇక ఇటీవల ప్రియదర్శి సరసన 'డార్లింగ్' చిత్రంతో పలకరించినప్పటికీ, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిలబడలేకపోయింది. అయినప్పటికీ నభా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఆమె చేతిలో మూడు భారీ ప్రాజెక్టులు ఉండటం విశేషం.



## స్వయంభు, నాగబంధంతో మళ్ళీ ఫామ్‌లోకి:

ప్రస్తుతం నభా నటేష్ 'స్వయంభు', 'నాగబంధం' మరియు 'ట్రైసన్ నాయుడు' వంటి విభిన్నమైన చిత్రాల్లో నటిస్తోంది. ఈ సినిమాలు ఆమె కెరీర్‌కు చాలా కీలకం కానున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్ డ్రామాగా వస్తున్న స్వయంభుపై భారీ అంచనాలు ఉన్నాయి.ఇక ఈ సినిమాల్లో కనీసం రెండు హిట్టయినా నభా రేంజ్ మళ్ళీ టాప్ ప్లేస్‌కు వెళ్లడం ఖాయం. అటు గ్లామర్ పరంగా, ఇటు నటన పరంగా తనను తాను నిరూపించుకోవడానికి నభా గట్టిగానే ప్రయత్నిస్తోంది.

## ముగింపు: ఇస్మార్ట్ పిల్లా ఈజ్ బ్యాక్:



యాక్సిడెంట్ వంటి కష్టాలను దాటుకుని మళ్ళీ వెండితెరపై మెరవడానికి నభా చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తన గ్లామర్‌తో కుర్రాళ్ల మనసు గెలుచుకుంటూనే, మరోవైపు వైవిధ్యమైన పాత్రలతో మెప్పించడానికి సిద్ధమవుతోంది. మరి రాబోయే సినిమాలతో ఈ అందాల భామ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో వేచి చూడాలి. ఏది ఏమైనా, తన హాట్ ఫోటోలతో నభా మరోసారి సోషల్ మీడియా క్వీన్ అని నిరూపించుకుంది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .